ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -223 | పేజీలు - 12 వెల - 03/- | ఆదివారం 23 నవంబర్ 2025




# విశ్వ వ్యాప్త ప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

## రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

**పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు**
**మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము**
**బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం**
**మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు**
**ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం**

**పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. మిగతా 2లో...



# ప్రపంచ అభివృద్ధికి మోదీ కొత్త దారి!

**జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..**




**జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం**
**సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన**
**ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం**
**డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు**
**ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన**

జొహాన్నెస్‌బర్గ్**నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ) ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. మిగతా 2లో...



## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు కొత్త చైర్మన్లు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ**
**వివిధ సామాజిక వర్గాలకు, ప్రాంతాలకు ప్రాధాన్యత**
**పలు అభివృద్ధి, సంక్షేమ సంస్థలకు కొత్త సారథులు**
2లో.



## తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో అంతటి చైతన్యవంతులు : రేవంత్ రెడ్డి

**అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్న ముఖ్యమంత్రి**
**తెలంగాణ ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని వ్యాఖ్య**

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన 37 మంది మావోయిస్టులు...

**లొంగిపోయిన వారిలో కీలకనేత ఆజాద్**
**వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు**
**మిగిలిన 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మావోయిస్టులు**
**లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలు అప్పగించినట్లు తెలిపిన డీజీపీ**



**నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై ప్రభుత్వం రూ. 1.41 కోట్ల రివార్డు ప్రకటించింది. మిగతా 2లో...

## పక్కపక్కనే జగన్, కేటీఆర్

**పక్కపక్కనే కూర్చుని ముచ్చటించుకున్న జగన్, కేటీఆర్**
**ఇద్దరు కలిసి ఫంక్షన్ హాలులోకి వస్తున్న వీడియోలు వైరల్**
**కేటీఆర్ చెబుతుంటే వింటూ కూర్చున్న జగన్**



బెంగళూరు **నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒకే వేదికపై కలుసుకున్నారు. బెంగళూరులోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో వీరిద్దరు పాల్గొన్నారు. పక్కపక్కనే కూర్చుని కాసేపు ముచ్చటించారు. కేటీఆర్ ఏదో చెబుతుండగా జగన్ వేడుకను తిలకిస్తూ విన్నారు.

## రైతులకు అన్యాయం జరగనివ్వం..

**సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ**
**సీఆర్డీఏ కార్యాలయంలో ఈరోజు సమావేశమైన త్రిసభ్య కమిటీ**
**రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరు**
**రైతులు లేవనెత్తిన అంశాలపై చర్చ**



**అమరావతి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వంపై విశ్వాసంతో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈమేరకు ఈ రోజు ఉదయం జరిగిన సీఆర్డీఏ సమావేశంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్ర మంత్రి మిగతా 2లో...

## శ్రీ సత్యసాయి విద్యాసంస్థల క్రమశిక్షణ, విలువలు అమోఘం

**2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్**
**ప్రధాని వల్లే భారత్ గ్లోబల్ లీడర్: సీపీ రాధాకృష్ణన్**


2లో.



## పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్..

### రిజర్వేషన్లపై జీవో విడుదల

**గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో**
**50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు**
**రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు**

**నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ కీలకమైన జీవోను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు మిగతా 2లో...

## రైళ్లలో ముంబైకి రాయలసీమ అరటి

**అరటి, పత్తి, మొక్కజొన్న పంటలపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**
**అరటి రైతులను ఆదుకునేందుకు ముంబైకి రైల్వే వ్యాగన్లు**
**పత్తి, మొక్కజొన్న రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు సమీక్ష**
**ధరల స్థిరీకరణ నిధితో మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు**



**అమరావతి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో అరటి, పత్తి, మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. ధరల పతనం, కొనుగోళ్లలో జాప్యం వంటి అంశాలపై ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి, రైతులను ఆదుకునేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రాయలసీమ అరటి రైతులు, రాష్ట్రవ్యాప్తంగా పత్తి, మొక్కజొన్న రైతులు నష్టపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మిగతా 2లో...

# విశ్వ వ్యాప్త ప్రేమకు ప్రతిరూపం

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

**బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం: సీఎం చంద్రబాబు**

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "'లవ్ ఆల్.. సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ద




సత్యసాయి బాబా తన సందేశాలతో చాలామందిలో పరివర్తన తెచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి సమస్య లేకుండా బాబా అనేక ప్రాజెక్టులు నెలకొల్పారు. విరాళాల రూపంలో వచ్చిన నిధులను ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించారు. అనేక గ్రామాల్లో లక్షల మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి ట్రస్టుకు లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారు. భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. లవ్ ఆల్.. సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలని... ఎవ్వరినీ నొప్పించకూడదు అనేది సత్యసాయి బాబా సిద్ధాంతమని చంద్రబాబు నాయుడు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనే ఈ ఐదు సూత్రాలను సత్యసాయి బాబా చెప్పేవారని గుర్తు చేశారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుందన్నారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారన్నారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులను సమకూర్చారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. ఇప్పటికీ అదే స్ఫూర్తిని సత్యసాయి బాబా భక్తులు కొనసాగించడం తనకు సంతోషాన్ని ఇస్తోందన్నారు. సత్యసాయి బాబాతో తనకు మంచి అనుబంధం ఉందని సీఎం గుర్తుచేశారు. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారిని సత్యసాయి బాబా ట్రస్టు ఆదుకుంటోందని సీఎం పేర్కొన్నారు. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్టు అమలు చేసి చూపిస్తోందన్నారు. శాంతికి బ్రాండ్ అంబాసిడర్ లాగా సత్యసాయి బాబా నిలుస్తారని చెప్పుకొచ్చారు. 7.50 లక్షల మంది వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్టు ద్వారా సేవలందించారని... ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదన్నారు. ఇవాళ సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఏమైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారన్నారు. ధనవంతులు, పెద్ద ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారన్నారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రపతి ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# రైళ్లలో ముంబైకి రాయలసీమ అరటి

(మొదటి పేజీ తరువాయి)

రాయలసీమలో సుమారు 40 వేల హెక్టార్లలో పండుతున్న అరటికి సరైన ధర లభించకపోవడంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. డిసెంబరు మొదటి వారం నుంచి ధరలు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్పగా, అప్పటివరకు రైతులను నష్టపోనివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు. రాయలసీమ అరటిని ముంబై, కలకత్తా వంటి ప్రధాన మార్కెట్లకు రైల్వే వ్యాగన్ల ద్వారా తరలించేందుకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు తెలపగా, రవాణాకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై వ్యాపారులతో ప్రతిరోజూ సమావేశాలు నిర్వహించి, మార్కెట్‌ను నిరంతరం పర్యవేక్షించాలని ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**మొక్కజొన్న, పత్తి రైతులను ఆదుకునేందుకు చర్యలు**

మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన దుస్థితి నుంచి మొక్కజొన్న రైతులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ధరల వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఈసారి 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా, మార్క్‌ఫెడ్ ద్వారా 2.04 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రయోగాత్మకంగా ఇతర ఏజెన్సీలతో కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు.పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రానున్న వర్షాల దృష్ట్యా కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిబంధనలైన తేమ శాతం వంటి కారణాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. సీఎం సూచనలతో స్లాట్ బుకింగ్ సమస్య పరిష్కారమైందని అధికారులు వివరించారు. కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజూ తనిఖీ చేస్తూ, రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

# శ్రీ సత్యసాయి విద్యాసంస్థల క్రమశిక్షణ, విలువలు అమోఘం

**2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ : ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్,సీపీ రాధాకృష్ణన్**







**పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**

శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్-1 స్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో నేటి పట్టభద్రులు కీలక భాగస్వాములు కానున్నారని ఆయన అన్నారు. శ్రీ సత్యసాయి జయంత్యుత్సవాల్లో గత మూడు రోజులుగా దేశంలోని అత్యున్నత స్థాయి ప్రముఖులు పాల్గొనడం, బాబా ఎంతటి శక్తిమంతులో తెలియజేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ, "శ్రీ సత్యసాయి విద్యాసంస్థల్లో కనిపించే క్రమశిక్షణ, నిబద్ధత మరే యూనివర్శిటీలోనూ కనిపించవు. స్నాతకోత్సవంలో విద్యార్థులందరూ ఎంతో క్రమశిక్షణతో నేలపై కూర్చోవడం నన్ను ఆశ్చర్యపరిచింది. ఇంత పెద్ద ఎత్తున ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడం గొప్ప విషయం. ఎంతమందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది కాకుండా, ఎంతమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేయడం అభినందనీయం" అని కొనియాడారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ యవనికపై తనదైన ముద్ర వేస్తోందని రాధాకృష్ణన్ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచం చెప్పేది భారత్ వినేది, కానీ ఇప్పుడు భారత్ చెప్పేది ప్రపంచం వింటోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇన్నోవేషన్లకు కేంద్రంగా, సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా ప్రధాని మోదీ దేశాన్ని తీర్చిదిద్దారని తెలిపారు. కోవిడ్ టీకాలను మన దేశం కనుగొనడమే కాకుండా, 100కు పైగా దేశాలకు ఉచితంగా అందించిందని గుర్తుచేశారు. ఈ సహాయానికి కృతజ్ఞతగా ఒక దేశాధ్యక్షుడు ప్రధాని మోదీ పాదాలకు నమస్కరించిన సంఘటనను ఆయన ఉదహరించారు. భారతమాత శక్తిమంతమైనదే కాదు, దయ కలిగినదని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. కోవిడ్ టీకాలను వ్యాపారంగా చూడకుండా మానవతా దృక్పథంతో అందించడం వల్లే మోదీ గ్లోబల్ లీడర్‌గా ఎదిగారని స్పష్టం చేశారు.పట్టాలు అందుకున్న విద్యార్థులే భవిష్యత్ లీడర్లని ఉప రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి లోకేశ్ రాజకీయాల్లోకి రావాలని సూచించినప్పుడు విద్యార్థుల నుంచి వచ్చిన స్పందన చూస్తే, వారిలో నాయకత్వ లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. సత్యసాయి బాబా సూత్రాలను, సిద్ధాంతాలను దేశ విదేశాలకు తీసుకెళ్లాల్సిన బ్రాండ్ అంబాసిడర్లు విద్యార్థులేనని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజానికి డ్రగ్స్ అతిపెద్ద సవాలుగా మారిందని, 'నో టూ డ్రగ్స్' అంటూ యువత పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని కోరారు. మంచి ఫలితాలు సాధించాలంటే పరిశోధన (రీసెర్చ్) రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# పక్కపక్కనే జగన్, కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వారిద్దరు కలిసి బయటి నుంచి ఫంక్షన్ హాలులోకి వస్తున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి తొమ్మిదిన్నరేళ్లు బీఆర్ఎస్ అధికారంలో కొనసాగింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి టర్మ్ తెలుగుదేశం, రెండో టర్మ్ వైసీపీ ప్రభుత్వాలు పాలించాయి. ఈ క్రమంలో 2019 నుంచి ఏపీలోని వైసీపీ ప్రభుత్వం, తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్య సత్సంబంధాలు కొనసాగాయనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీ ఓటమి పాలయ్యాయి.ఇటీవల కేసీఆర్ పై, బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై జగన్ సానుకూల వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీరిద్దరు ఒక వేడుకలో కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ప్రపంచ అభివృద్ధికి మోదీ కొత్త దారి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు.మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు.రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు.అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్..

(మొదటి పేజీ తరువాయి)

అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించింది.ఈ జీవోలో గిరిజన గ్రామాలకు సంబంధించి ఒక ప్రత్యేక నిబంధనను చేర్చింది. వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు అన్నీ ఎస్టీలకే రిజర్వ్ చేయబడతాయని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఘట్టం పూర్తికావడంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన

# 37 మంది మావోయిస్టులు...

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయిన వారికి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నారని తెలిపారు.

మిగిలిన 34 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులు తమ ఆయుధాలను కూడా అప్పగించారని ఆయన అన్నారు.37 మందికి తక్షణ సహాయంగా రూ.25 వేల చొప్పున అందజేశామని, ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉందని తెలిపారు. వీరితో పాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపై రూ.1.41 కోట్ల రివార్డు ఉందని, ఆ మొత్తాన్ని వారికే అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే లొంగిపోయిన తెలంగాణ మావోయిస్టులకు ప్రభుత్వం అందించే పునరావాస ప్యాకేజీని అందజేస్తామని తెలిపారు.మిగిలిన మావోయిస్టులు కూడా త్వరగా లొంగిపోవాలని ఆయన సూచించారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని, వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారని, వీరంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని ఆయన అన్నారు.

# రైతులకు అన్యాయం జరగనివ్వం..

(మొదటి పేజీ తరువాయి)

పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ల త్రిసభ్య కమిటీ సమావేశమైంది.ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో పాటు రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చ జరిగింది. వాటి పరిష్కారం కోసం కమిటీ సమాలోచనలు చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగదని చెప్పారు. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ కారణంగా అమరావతిలో అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని చెప్పారు. రాజధానిలో పెండింగ్ లో ఉన్న జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కంతాలు, లంక భూముల సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అసైన్డ్ భూములను అమ్ముకోకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు.

రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూములకు మిగతా అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. భూములు ఇచ్చిన రైతుల్లో 90 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, మరో 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

# ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు కొత్త ఛైర్మన్లు

**అమరావతి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఛైర్మన్లను నియమించింది. ఈ మేరకు మొత్తం 11 సంస్థలకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు వివిధ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నియామకాలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది.

**నియమితులైన ఛైర్మన్ల జాబితా**

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్: కల్యాణం శివశ్రీనివాసరావు, ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ చైల్డ్ లేబర్: సత్యనారాయణ రాజు ఏపీ అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్: విక్రమ్,ఉర్దూ అకాడమీ: మౌలానా షిబిలీ ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్: రామ్‌ప్రసాద్,పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా): మధుబాబు ,స్టేట్ రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ: శంకర్‌రెడ్డి

కుర్ని, కరికాలభక్తుల వెల్ఫేర్ కార్పొరేషన్: మిన్నప్ప,స్టేట్ షేక్, షీక్ వెల్ఫేర్ కార్పొరేషన్: ముక్తియార్ భట్రాజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: వెంకటేశ్వరరాజు, పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ: వీరభద్రరావు

# తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో అంతటి చైతన్యవంతులు

**అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**




తెలంగాణ ప్రజలు చూడటానికి ఎంత అమాయకంగా కనిపిస్తారో, అంతటి చైతన్యవంతులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ప్రముఖ రచయిత అందెశ్రీ సంతాప సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ కల సాకారమైందని ఆయన అన్నారు.అందెశ్రీ ఎన్నడూ బడికి వెళ్ళకపోయినా 'జయజయహే తెలంగాణ' వంటి అద్భుతమైన గేయాన్ని రచించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అందెశ్రీ పాట లేని సభ ఒక్కటి కూడా జరగలేదని ఆయన అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని విస్మరించే ప్రయత్నం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కవి రాసే పెన్నులపై మన్ను కప్పితే, అవి గన్నులై మొలకెత్తుతాయని, మీ గడీలను కూల్చివేస్తాయని ఆయన హెచ్చరించారు. తెలంగాణ గడ్డపై ప్రజలు అహంకారాన్ని, ఆధిపత్యాన్ని ఏ పరిస్థితుల్లోనూ సహించరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్ని వజ్రాలున్నా కోహినూర్ వజ్రం ప్రత్యేకమైన విధంగానే, కవులు ఎంతమంది ఉన్నా అందెశ్రీ ప్రత్యేకమని రేవంత్ రెడ్డి అన్నారు.

# రాష్ట్రపతి ముర్మకు ఘనంగా స్వాగతం పలికిన సిఎం, మంత్రులు







పుట్టపర్తి,నవంబర్22(ఆర్ఎన్ఎ):
సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనడానికి శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే లు కలిసి రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ఉన్న సత్యసాయి బాబా మహాసమాధికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్, తదితరులు నివాళు లర్పించారు. ప్రశాంతి నిలయంలోని ఆలయంలో రాష్ట్రపతి ప్రార్థించారు. వేద పండితులు కలిసి రాష్ట్రపతికి వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సెంట్రల్ టెస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# సత్య సాయి శతజయంతికి దేశ ప్రథమ పౌరుల రాక

**రాష్ట్రపతి-ఉపరాష్ట్రపతులకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఘన స్వాగతం**

**రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలతో కలిసి పాల్గొనడం ఎంతో గౌరవప్రదం**

**మంత్రి సత్య కుమార్**

**శ్రీ సత్య సాయి పుట్టపర్తి, నవంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొనడానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ప్రత్యేక విమానాల ద్వారా పుట్టపర్తికి విచ్చేశారు. పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయంలో జరిగిన స్వాగత కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల



దుర్గేష్, అలాగే రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పుష్పగుచ్ఛాలు అందిస్తూ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి, మంత్రులు తదితరులు సమేతంగా ప్రశాంతి నిలయానికి చేరుకొని సాయికుల్వంత హాల్లో భగవాన్ శ్రీ సత్యసాయి మహాసమాధిని దర్శించారు. శతజయంతి వేడుకల సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాయిభక్తుల రాకతో పుట్టపర్తి పరిసరాలు భక్తిమయ వాతావరణంతో మార్మోగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి రాకతో ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తి మరింత పుణ్యమయంగా మారింది.
ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి గారితో కలిసి పాల్గొనడం ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందన్నారు. దేశ విదేశాల నుండి ప్రముఖుల రాకతో పుట్టపర్తిలో కొత్త శోభ, ప్రత్యేక శక్తి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రం శతజయంతి వేడుకల సందర్భంగా చారిత్రాత్మక విశిష్టతను సంతరించుకుందన్నారు. పుట్టపర్తిలో శతజయంతి కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి రాకతో ఆధ్యాత్మిక ఉత్సవాలు మరింత ప్రతిష్టాత్మకంగా మారాయని తెలిపారు.

# పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**టెలీకాన్ఫరెన్స్‌లో లెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**
పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. నవంబర్ 23న జరగనున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై శనివారం జిల్లా అధికారులు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీయోలు తదితరులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా శత జయంతి వేడుకలను నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా, ప్రతి మండలంలో జయంతి వేడుకలను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సత్యసాయి బాబా బోధనలు, సేవాతత్వం, మానవతా విలువలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని, అందువల్ల యువత ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో డి.ఆర్.ఓ. సి. వెంకట నారాయణమ్మ, సత్యసాయి సేవా సమితి కర్నూలు కన్వీనర్ అశోక్ కుమార్, జిల్లా%-%మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎన్కౌంటర్లన్నీ పోలీసుల హత్యలే

**ఆపరేషన్ కగార్ ను ఆపాలి**

**బూటకపు ఎన్కౌంటర్లపై విచారణ జరపాలి**

**వామపక్ష నాయకులు డిమాండ్**

**అనంతపురం (ప్రతినిధి), నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో క్లాక్ టవర్ వద్ద వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆపరేషన్ కగార్ ను ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా వామపక్ష పార్టీ నాయకులు నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని బూటకపు ఎన్కౌంటర్లను వెంటనే ఆపాలని, బూటకపు ఎన్కౌంటర్ లపై విచారణ జరపాలని, ఎన్కౌంటర్ లన్ని పోలీసులు హత్యలేనని, వామపక్షాల ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అందులో భాగంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం సి.నాగరాజు, ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, అఖిల భారత రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా కోశాధికారి రాయుడు, జిల్లా కమిటీ సభ్యులు శివయ్య, రాజశేఖర్, పట్టణ పేదల సంఘం అధ్యక్షుడు వీరనారప్ప, సభ్యులు ఫక్రుద్దీన్, పట్టని పేదల సంఘం టౌన్ కమిటీ నెంబర్ కటారు రాజు, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాలు, వరలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**విప్లవోద్యమాన్ని నాశనం చేయడం అనేది సాధ్యం కాదు**

ఈ సందర్భంగా సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతోటి అంతిమయిద్దరం ప్రకటించి గిరిజన సమాజం మీద చేస్తున్నటువంటి దాడులను వామాపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నా యన్నారు. ఈనెల 18న మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుడు కమాండర్ కామ్రేడ్ హెడ్మాని ఆయన రాజక్క ను, వారితో సహా ఇంకో ఐదు మంది మావోయిస్టులను మారేడుపల్లి అడవుల్లో ఎన్కౌంటర్ చేయడమనేది చాలా దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఇది ఎన్కౌంటర్ గా ప్రభుత్వం ప్రకటిస్తుందని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిమీద సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలనేది వామపక్ష పార్టీలుగా డిమాండ్ చేశారు. అందులో ఈ బూటకపు ఎన్కౌంటర్లు అన్నిటి మీద విచారణ జరిపించాలని, ఆపరేషన్ కగార్ ఆపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ చర్చలకు ముందుకు వచ్చిన మావోయిస్టులపై ఎన్కౌంటర్లు పేరు మీద హత్య, మారణ హోమం జరిపారని తీవ్రంగా విమర్శించారు. సమాజంలో శాంతియుతంగా ఉండే విధంగా బాధ్యత చేపట్టాల్సింది ప్రభుత్వమేనని తెలిపారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా చర్చలు జరపకుండా రాక్షస దాడి విప్లవం




మీద చేస్తున్నారని, చేస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం మార్చి 31 కల్లా నక్సలైట్లను లేకుండా చేస్తామని ప్రకటనలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కలలుగంటుందని తెలిపారు. అది సాధ్యం కానటువంటి పరిస్థితి, తాత్కాలికంగా కొంతమంది నాయకులు చంపొచ్చు కానీ.... ఆల్ ఇండియా కార్యదర్శి అంబాల కేశవరావుని అంతం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా హిడ్మా ను ఎన్కౌంటర్ చేసి చంపితే కేవలం రెండే రెండు రోజుల్లో దేవా ని దళ కమాండర్ గా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కాబట్టి విప్లవత్వం సజీవంగా ఉందన్నారు. విప్లవోద్యమాన్ని నాశనం చేయడం అనేది సాధ్యం కాదన్నారు. తాత్కాలికంగా నష్టాలు చేయవచ్చు... కాబట్టి ప్రజలందరూ ఆలోచించాల్సింది ఏమంటే ఈ దుర్మార్గమైన దాడుల్ని మనం ఖండించాలని పేర్కొన్నారు. రేపు కమ్యూనిస్టులేని భారత దేశాన్ని ఏర్పాటు చేయవచ్చు అన్నది బండి సంజయ్ ఆలోచన విధానం సరైంది కాదని దుయ్యబట్టారు. నక్సలైట్ల పని అయిపోయింది.. ఇక అర్బన్ నక్సలైట్ల పని పట్టాల్సిందేనని హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారన్నారు. హెడ్మాని అదుపులోకి తీసుకొని వాళ్ల గ్రామానికి వెళ్లి తల్లితో మాట్లాడినటువంటి హోం మినిస్టర్ విజయ్ శర్మ హామీ ఇచ్చారన్నారు. మీ వాడికి ఏమీ కాదు భద్రత కల్పిస్తామని లొంగిపొమ్మని చెప్పి మీడియా ముఖంగా కొడుకుని వచ్చి సరెండర్ కావాలని కోరారన్నారు. ఇదంతా సమాజానికి తెలుసని భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన హోమ్ మినిస్టర్ విజయ శర్మ మళ్ళీ ఏ విధమైన సంకేతాలు ఇస్తున్నాడు అన్నది ఈ సమాజానికి తెలుసన్నారు. కాబట్టి హోం మంత్రి విజయశర్మ మీద విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం వీరందరూ పైన విచారణ జరుపుకుంటే మరి విప్లవోద్యమమే మూల్యం చెల్లించుందన్నారు. విజయ్ శర్మ కి కఠినతరమైన శిక్ష విప్లవోద్యమమే వేస్తుందని తెలిపారు. అమిత్ షా, నరేంద్ర మోడీ వీళ్ళందరికీ కూడా ఖచ్చితంగా విప్లవధోమం గుణం పాఠం నేర్పుతుందని వామపక్ష నాయకులుగా హెచ్చరించారు. ఇప్పటికైనా పునారో




ఆలోచించుకొని చర్యలు జలపాలని కగార్ ను వెంటనే ఆపాయలన్నారు. ఎన్కౌంటర్లన్నింటిమీద కూడా విచారణ జరపాలన్నారు. నిజాయితీ ఉంటే ఆ రకంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా అడవుల్లోకి వెళ్లి కాల్చేస్తుంటే చంద్రబాబు ఏం సమాధానం చెప్తాడన్నారు. టిడిపి ప్రభుత్వంలో విజయవాడ సెంటర్లో 50 మంది మావోయిస్టులను అరెస్టు చేస్తే ...చంద్రబాబు మాట్లాడినటువంటి అవసరం లేదా.... చంద్రబాబు నీకు కూడా మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలను, ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని చరించారు.

# అరోపణలకు రుజువులు చూపించాలి

**విజయ డైరీ చైర్మన్ ఎస్.వి సవాల్**

**ఒక్క సెంట్ నాపేరుతో రుజువు చేస్తే నా మొత్తం ఆస్తి రాస్తా. ఆరోపణలు నిజమైతే అఖిలప్రియ రాజీనామా చేస్తావా ఎస్.వి సవాల్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**
విజయ డైరీ ఆస్తుల్లో ఒక్క సెంట్ కూడా తన పేరుతో ఉందని రుజువైతే తన మొత్తం ఆస్తి రాయస్తానని విజయ డైరీ చైర్మన్ ఎస్.వి తీవ్ర సవాల్ విసిరారు. భూమా అఖిల ప్రియా కుటుంబం చేసిన కోటిముప్పై లక్షల అప్పు ఉంది అనే ఆరోపణలను ఖండించిన ఆయన. ఆ ఆరోపణలకు రుజువులుంటే అఖిలప్రియ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు.
విజయ డైరీ ఎండిపై కేసులు పెట్టడం సమంజసం కాదని విమర్శించిన ఆయన నంద్యాల విజయ డైరీ రైతుల సంస్థ, ఇది ఎవరికి వ్యక్తిగత ఆస్తి కాదు అని స్పష్టం చేశారు. 2016%-%19 మధ్య విజయ డైరీ పాలతో పాటు జగత్ పాలు కూడా అమ్మేవాళ్లమేనని గుర్తుచేశారు. 180 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. ఎవరి నుంచీ ఒక్క రూపాయి తీసుకున్నట్లు రుజువైతే నేనే రాజీనామా చేస్తా అని ప్రకటించారు. 50 లక్షల ఆదాయంతో నడిచిన సంస్థ ప్రస్తుతం 10 కోట్ల టర్నోవర్‌తో ముందుకు సాగుతోందని వివరించిన ఆయన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే కేసులు పెడుతున్నారు. బెయిళ్ల కోసం తిరగాల్సి వస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్‌గా జగన్ మోహన్ రెడ్డి మీద ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటా వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదు అని ఎస్.వి స్పష్టం చేశారు.



# తుఫాను ముప్పు.. రైతులు అప్రమత్తం కావాలి

**పంటలను రక్షించుకోండి %-% ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచనలు**

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ**
**నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
అమరావతి: ఆంధ్రప్రదేశ్‌పై ప్రభావం చూపనున్న సెన్యార్ తుఫాను నేపథ్యంలో రైతాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విజ్ఞప్తి చేశారు. రాబోయేమూడు రోజులు (నవంబర్ 26 నుంచి) కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు, వేగమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, పంటలను రక్షించేం దుకు ముందస్తు చర్యలు తీసు కోవాలని ఆమె సూచించారు.




ప్రత్యేకంగా వరి రైతులు కోతలు పూర్తి చేసి ధాన్యాన్ని యథాశక్తి సురక్షిత ప్రదేశాలకు తరలించా లని ఆమె కోరారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల నష్టం ఎక్కువవుతుందని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ అలా చేయవద్దని హెచ్చరిం చారు. మొక్కజొన్న, పత్తి రైతులు కూడా తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. రైతన్నలు ఎవరూ అతిగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొ నేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని సౌమ్య తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు అందుబాటులో ఉండి రైతులకు సహకరించాలని సంబంధిత విభాగాలను ఆదేశించినట్టు వెల్లడించారు. రైతులు వాతావరణ శాఖ హెచ్చరికలు, అధికారుల సూచనలను పాటించాలని, అత్యవసర అవసరాల కోసం స్థానిక అధికారులు లేదా తన కార్యాలయంతో సంప్రదించ వచ్చని ఎమ్మెల్యే తెలిపారు.

## ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిన కమిషనర్




**ఎమ్మిగనూరు, నవంబర్, 22(,రిపబ్లిక్ న్యూస్):**



ఎమ్మిగనూరు పట్టణంలోమున్సిపల్ లో విధులు నిర్వర్తిస్తూ మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేసిన మున్సిపల్ కమిషనర్.చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులు చేపట్టిన దీక్షల శిబిరాన్నికి శాసనసభ్యులు బివి జయ నాగేశ్వర్ రెడ్డి వచ్చి పరామర్శించి ఉంటే బాగుండు 6,వ రోజు నిరాహార దీక్షల సందర్భంగా చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఐటీ మంత్రివర్యులు లోకేష్ గారికి పోస్ట్ కార్డు ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది: ఏఐటీయూసీ , ఐఎఫ్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏపీ కుర్ని కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఎమ్మిగనూరు మిన్నప్ప

**ఎమ్మిగనూరు, నవంబర్, 22,(రిపబ్లిక్ న్యూస్)**



కూటమి ప్రభుత్వం మరో 11 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మిగనూరుకు చెందిన తెలుగుదేశం నేత మిన్నప్పకు కుర్ని కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పదవి కట్టబెట్టింది.శనివారం ఈ సందర్భంగా మిన్నప్ప మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆశీర్వాదంతో తనకు ఈ పదవి దక్కిందన్నారు. బీవీకి, సీఎం చంద్రబాబు, నారా లోకేష్ ల కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# ప్రాపర్టీ కేసుల్లో వేగవంతమైన చేధింపులు

## - రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల తగ్గింపే లక్ష్యం

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ -జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం

**- అవగాహన కార్యక్రమాలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక డ్రైవ్‌లపై దిశానిర్దేశం**








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాపర్టీ కేసులు త్వరగా చేధించి రికవరీలు పెంచాలని అధికారులకు సూచించారు.రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల తగ్గింపు లక్ష్యంగా కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ స్టేషన్ల పరిధిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

రాత్రి వేళల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున గుంతలు, ప్రమాదకర మలుపులు ఉన్న రోడ్లను గుర్తించి మరమ్మతులు చేయించాలన్నారు.ఓవర్‌లోడింగ్ వాహనాలు, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మర్డర్ల కంటే రోడ్డు ప్రమాదాల్లోనే మరణాలు ఎక్కువ. ప్రమాదాలు తగ్గితే కుటుంబాలు కాపాడబడతాయి" అని ఎస్పీ గారు అన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు.సీసీఎస్ పోలీసులు, కర్నూలు మూడో మరియు నాల్గో టౌన్ పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ కేసులను వేగంగా చేధించాలి అని స్పష్టంగా సూచించారు.

రౌడీ షీటర్లపై ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించాలని, వయసు పైబడిన కొందరి రౌడీషీట్ల తొలగింపుపై సమీక్ష చేయాలని పేర్కొన్నారు.రేపు ప్రకటించిన భారత్ బంద్ నేపథ్యంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆదేశాలు జారీచేశారు.కర్నూలు కలెక్టరేట్ వద్ద ఫేక్ ఎన్‌కౌంటర్ ర్యాలీలో పాల్గొన్న వారి పూర్తి వివరాలను సేకరించాలని అదనపు ఎస్పీకి సూచించారు.మహిళా పోలీసులను బందోబస్తు విధులు మినహా స్టేషన్ రికార్డు, రిసెప్షన్ మరియు అవగాహన కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చేలా న్యాయపరమైన చర్యలు వేగవంతం చేయాలని



ఆదేశించారు.నేరాలు నివారించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా గత నెలలో అత్యుత్తమ పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

సమావేశంలో అదనపు ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణ మోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, హేమలత, భార్గవి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు

**ప్రమాదాల నియంత్రణే లక్ష్యం : ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని డిఐజి, ఎస్పీ ఆదేశాలు**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**

రహదారి ప్రమాదాలను తగ్గించడానికి కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వాహనదారులు రహదారి భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా నివారించవచ్చని వారు తెలిపారు.

ఈ నేపథ్యంలో ఈ రోజు జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్ పరిధులలో అధికారులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

బైక్ రైడర్లు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, డ్రంకెన్ డ్రైవ్ లాంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు స్పష్టం చేశారు

## కర్నూలు జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక గస్తీ

**కఠిన చర్యలకు సిద్ధంగా పోలీసులు**

**అనుమతులు లేకుండా ఇసుక నిల్వ-రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని తాలుకా సీఐ తేజా మూర్తి హెచ్చరిక**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**



కర్నూలు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు తాలుకా పోలీసులు గస్తీ మరియు నిఘాను మరింత పటిష్టం చేశారు.తాలుకా సీఐ తేజా మూర్తి మాట్లాడుతూఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను నిల్వ ఉంచినా, రవాణా చేసినా చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం తుంగభద్ర నది పరిసరాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక గస్తీ నిర్వహించి అక్రమ రవాణా నిరోధానికి చర్యలు చేపట్టారు. ఇసుకను అక్రమంగా రవాణా చేయడం, నిల్వ చేయడం నేరమని, ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడొద్దని పోలీసులు సూచించారు.

## కోటి సంతకాల సేకరణ: వైసిపి నాయకులు



**ఎమ్మిగనూరు, నవంబర్, 22,(రిపీబ్లిక్ న్యూస్):**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి , పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలిసి సేకరించిన సంతకాల పుస్తకాలను, ఎమ్మిగనూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శ్రీ కె. చెన్నకేశవ రెడ్డి నివాసంలో, రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి కి అధికారికంగా అందజేశారు.కనకవీడు గ్రామ ప్రజల ఇంటింటికి వెళ్లి పేదల హక్కుల పరిరక్షణ కోసం సేకరించిన సంతకాలు, ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులు చూపుతున్న కృతనిశ్చయాన్ని అభినందిస్తూ, పేదల కోసం జరుగుతున్న ఈ ఉద్యమాన్ని మరింత బలపరచాలని సూచించారు.ఈకార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి గడ్డం లక్ష్మీ నారాయణ రెడ్డి , కనకవీడు గ్రామ పంచాయతీ నాయకులు, యువనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**కలెక్టర్ డా. ఏ. సిరి**

**పంటలకు న్యాయమైన ధర కల్పించేందుకు ట్రేడర్లతో సమీక్షా సమావేశం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**

రైతులు పండించే పంటలకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైతుల పంటల మార్కెటింగ్‌పై ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు.

కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలకు సరైన, న్యాయమైన ధర లభించేలా ట్రేడర్లు సహకరించాలని సూచించారు. రైతులు నష్టపోకుండా రైతు–ట్రేడర్ మ్యాపింగ్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో బరువు కొలిచే యంత్రాలలో ఎటువంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణ కఠినం చేయాలని ఆదేశించారు. రైతులకు కనీస మద్దతు ధర చేరేలా మార్కెటింగ్ కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

జిల్లాలో ప్రధాన పంటలకు మార్కెట్ లింకేజీలు మరింత బలపడేలా చర్యలు చేపడతామని, మార్కెట్ యార్డ్‌లో శానిటేషన్ సక్రమంగా ఉండేలా చూడాలని కలెక్టర్ మార్కెటింగ్ ఏడీకి సూచించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, మార్కెటింగ్ ఏడీ నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేను పనులకు తరలిస్తున్న వాహనాలు నిలిపివేత

**18 సంవత్సరాల లోపు పిల్లలను తరలిస్తే చర్యలు తప్పవు**

**10 మంది బాల కార్మికులకు విముక్తి గూడూర్ హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్**

**గూడూర్ (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**

కోనేరు సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి ఆధ్వర్యంలో బాల కార్మికులపై రెస్క్యూ చేయడం జరిగింది

రాజశేఖర్ కానిస్టేబుల్, సి ఆర్ పి భాష, శ్రీనివాసులు,మౌనిక ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మునిస్వామి ఏరియా కోఆర్డినేటర్ చిన్న రామాంజనేయులు సోషల్ మొబిలైజర్ గూడూర్ పాత బస్టాండ్ నందు చైల్డ్ లేబర్ డ్రైవ్ కండక్ట్ చేయడం జరిగింది పులకుర్తి పోలకల్ బెలగల్ వల్కూర్ వివిధ ప్రాంతాల నుండి పత్తి చేను పనులకు బాలలను తరలిస్తుండగా కానిస్టేబుల్ రాజశేఖర్ గారు పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇకపై నుంచి ఎవరైనా బాల బాలికలను తీసుకెళ్లినట్లు మా దృష్టికి వచ్చిందా మీపై కఠిన చర్యలు తీసుకుంటాము పిల్లలు బడికి పెద్దలు పనికి అని మన చట్టంలో ఉంది కాబట్టి మన చట్టాన్ని గౌరవించి పిల్లలందరిని స్కూల్ కి పంపించండి అలా పంపించినచో తల్లిదండ్రులకు తల్లికి వందనం అనే పథకంలో తల్లి ఖాతలోకి 15,000






వేయడం జరుగుతుంది కాబట్టి మీరు అందరూ దీనిని దృష్టిలో పెట్టుకొని పిల్లలను స్కూల్ కి పంపించండి నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి చేతుల్లో ఉన్నది రేపటి భవిష్యత్తు కోసం పెద్దలందరూ కష్టపడి పనులు చేసుకుంటూ పిల్లలకు మంచి చదువులు చదివించి వారి భవిష్యత్తు బంగారు బాటగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి చేతిలో ఉన్నది అని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాజశేఖర్ కానిస్టేబుల్, శ్రీనివాసులు, భాష సి ఆర్ పి మౌనిక ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మునిస్వామి ఏరియా కోఆర్డినేటర్ చిన్న రామాంజనేయులు సోషల్ మొగలైజర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా గుత్తి లోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదరి విజయభాస్కర్.

**గుత్తి నవంబర్22 (రిపబ్లిక్ న్యూస్ )**



అనంతపురం జిల్లా గుత్తి లోప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా గుత్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యాయ సంఘం నాయకులు శంకర్, జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీధర్ గౌడ్, సామాజిక కార్యకర్త శ్రీధర్ ( బాచి ) ఈ రోజు గుత్తి లోని మాల్టస్ స్మిత్ ఎయిడెడ్ హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమం లో పాల్గొని ప్రసిద్ధ గుత్తి ప్రాంతంలోని పురాతన దేవాలయాలను, పురాతన కట్టడాలను సంరక్షణ దిశగా తీసుకొని పోవాలని పిలుపునిచ్చారు. మాల్టస్ స్మిత్ హైస్కూల్ దాదాపుగా 250 సంవత్సరాలుగా బ్రిటిష్ వారి ప్రస్థానం కొనసాగించి ఇప్పటికి చెక్కుచెదరక అద్భుతమైన రీతిలో ఉన్న ఈ పురాతన కట్టడము ఇప్పటి తరం వారు భావి తరాల వారు గుర్తు పెట్టుకోవాలని, అలాగే ఇలాంటి వాటిని సంరక్షణకు కావలసిన బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సంరక్షణ సమితి అధ్యక్షులు, మాల్టస్ స్మిత్ ఎయిడెడ్ హైస్కూల్ కో అప్టెడ్ మెంబెర్, గుత్తి జంక్షన్ అభివృద్ధి కమిటీ సభ్యులు విజయభాస్కర్ మాట్లాడుతూ గుత్తి ప్రాంతం లో ఉన్న పురాతన కట్టడాలను సంరక్షించి భావి తరాల వారికి అందజేసే బాధ్యతను ప్రతి గుత్తి పౌరుడు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజాకార్యక్రమం ఘనంగా

### లింగాలపాడు గ్రామంలో భక్తుల ఉత్సాహం



**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ మండలం లింగాల పాడు గ్రామంలో శుక్రవారం జరిగిన అయ్యప్ప పడిపూజా కార్యక్రమం భక్తులతో కళకళ లాడింది. గ్రామంలోని శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో, వైఎస్సార్సీపీ నాయకులు పారుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది అయ్యప్ప మాలధారులు పాల్గొని భజనలతో భక్తిరసాన్ని పంచారు. ముఖ్య అతిథిగా హాజరైన నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పూజల్లో పాల్గొని,తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్పస్వామి కటాక్షం సర్వభక్తులపైనిలవాలని కోరుకున్నారు. దీక్షా స్వాములు నియమనిష్టలతో చేసే పూజలు ఫలించాలని ఆయన అయ్యప్పను వేడుకున్నారు.అయ్యప్ప మాలధారులను భక్తిపరవశంలో ముంచెత్తుతూ గజ్జల శ్రీను స్వామి అందించిన భజనపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామ నాయకులు పారుపల్లి హరిబాబు మరియు అయ్యప్ప పీఠం స్వాములు ఈ కార్యక్రమాన్ని అత్యంత శ్రద్ధగా నిర్వహించారు. కార్యక్రమం కన్నులపండువగా సాగింది.

### నందిగామలో పచ్చదనానికి పలుకరింపు టెర్రస్ గార్డెన్స్

# పరిశీలించిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 22: (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పట్టణంలో పచ్చదనాన్ని ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన టెర్రస్ గార్డెన్స్‌ను శనివారం ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు. పట్టణం 15వ మరియు 16వ వార్డుల్లో ఏర్పాటు చేసిన ఈ తోటలను మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి ఆమె పరిశీలించారు. ఇంటింటా ఏర్పడుతున్న టెర్రస్ గార్డెన్స్ పర్యావరణ పరిరక్షణకు, ప్రజల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంటి పైకప్పులపై చిన్నతరహా తోటలు ఏర్పాటు చేసి ఆరోగ్యకరమైన కూరగాయ లను సాగుచేసుకోవడంతో పాటు పట్టణాల్లో వాతావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద టెర్రస్ గార్డెన్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15వ వార్డు కు చెందిన షేక్ షకీరా అవార్డు అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.పచ్చదనం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని వార్డుల్లో కూడా విస్తరించేలా చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అగ్నివీర్‌లో అవకాశం యువత ఉపయోగించుకోవాలి

### వాయుసేనలో దేశసేవకు అనుపమ మార్గం : విజయవాడ ఆర్డీవో



**ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ నవంబర్ 22: (రిపబ్లిక్ న్యూస్)**

భారత వాయుసేనలో అగ్నివీర్ విధానం ద్వారా దేశసేవకు అత్యున్నత మార్గం లభిస్తోందని విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.లయోలా కళాశాలలో అగ్నివీర్ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. వాయుసేన అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీతో కలిసి అర్హతలు, ఎంపిక విధానం, దేహదారుఢ్య ప్రమాణాలు వంటి అంశాలను వివరించామని పేర్కొన్నారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన దాదాపు 2,500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.ఇంటర్/డిప్లొమా విద్యార్హతల తోనే అగ్నివీర్–వాయు విభాగం లో చేరవచ్చని చెప్పారు. 17½ నుండి 21 ఏళ్ల వయస్సు గల యువత దీనికి అర్హులని వివరించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే ఉంటుందని స్పష్టం చేశారు.చిన్న వయసులోనే దేశానికి సేవ చేసే అరుదైన అవకాశం అగ్నివీర్ పథకం ఇస్తుందనీ, యువత దీనిని అందిపుచ్చు కోవాలని ఆర్‌డీవో కావూరి చైతన్య ఆకాంక్షించారు.

### దివ్యాంగుల నియోజకవర్గం ఇన్చార్జి గా నల్లబోతుల గంగాధర్ నియామకం



**గుత్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి మండలంకు చెందిన నల్లబోతుల గంగాధర్ ను శరీరక దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి ఉపాధ్యక్షులు హుస్సేన్ అప్ప సెక్రెటరీ శంకర్ నల్లబోతుల గంగాధర్ ను గుంతకల్ నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించారు ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గుంతకల్ నియోజకవర్గం ఇన్చార్జిగా నన్ను నియమించినందుకు దివ్యాంగులకు అన్నివేళలా నా వంతు కృషి చేస్తానని కృతజ్ఞతలు తెలిపారు

# నగరాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం

### పశువుల సంచార నియంత్రణ, ఖాళీ స్థలాల శుభ్రం - ఉల్లంఘనలకు కఠిన చర్యలు: కమిషనర్ పి. విశ్వనాథ్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**

కర్నూలు నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడానికి ప్రతి పౌరుడి సహకారం అత్యంత అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపై ఆయన సూచనలు చేశారు.

రోడ్లపై పశువుల సంచారాన్ని పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. రహదారులపై వదిలిన పశువులను గోశాలకు తరలించి, వారంలోపు జరిమానా చెల్లించి తీసుకోనట్లయితే యాజమాన్య హక్కులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే, ఖాళీ స్థలాలను చెత్తతో అపరిశుభ్రంగా ఉంచిన యజమానులకు మూడు రోజుల గడువు ఇస్తున్నామని, శుభ్రం చేయని పక్షంలో నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు కుక్కల బెడద నివారణకు జనసంచారం ఎక్కువగా ఉండే విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ఫంక్షన్ హాలు తదితర ప్రదేశాలకు ప్రహరీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులు మిగిలిన ఆహారాన్ని బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం వెంటనే నిలిపివేయాలని, ఇలాంటి చర్యలు కుక్కల బెడదను పెంచుతున్నాయని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆహారం బయట పడేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిగిలిన ఆహారాన్ని తప్పనిసరిగా నగరపాలక సంస్థ వాహనాలకు అప్పగించాలని సూచించారు.

119 రకాల నగరపాలక సేవలను సులభంగా పొందేందుకు ప్రతి కుటుంబం పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకుని సమస్యలను వెంటనే తెలియజేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. నగర రూపురేఖలను మార్చడంలో ప్రతి పౌరుడూ తన వంతు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇన్‌చార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ మూతకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### వసూలు చేసిన 66 లక్షలు పొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలి ఎండి. అంజిబాబు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**

ఏపీ మెప్మా ఆర్‌పీల సంఘం, పొదుపు లక్ష్మీ గ్రూపుల సమన్వయ కమిటీ చేపట్టిన నిరవధిక నిరసన రెండో రోజు జిల్లా కార్యదర్శి ఉమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు మాట్లాడుతూ మహిళా మార్ట్ కోసం వసూలు చేసిన 66 లక్షల రూపాయలు సరైన విధంగా వినియోగించకపోవడం, నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం వల్లే మార్ట్ మూతపడిందని ఆరోపించారు.

మెప్మా పీడీ ఐబి లదే ఈ బాధ్యత వహించాల్సి ఉందని, నిర్లక్ష్యం కారణంగా మహిళలకు నష్టం కలిగిందని పేర్కొన్నారు. పొదుపు మహిళల సొమ్ము తక్షణం తిరిగి చెల్లించాల్సిన బాధ్యత అధికారులదేనని, లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డబ్బులు తిరిగి చెల్లించని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మహిళలకు వారి సొమ్ము చెల్లించాలి అని అన్నారు.జిల్లా కార్యదర్శి ఎస్. ఉమాదేవి, అధ్యక్షురాలు పి. రుద్రమ్మ, కోశాధికారి సుజాత ప్రసాద్, నగర నాయకులు లక్ష్మీబాయి, ఎస్. షబానా మాట్లాడుతూగ్రూపులు ఏర్పాటు చేసిన అసలు ఉద్దేశ్యం మరిచి, అర్పీలపై కృత్రిమ ఒత్తిళ్లు పెంచుతూ, కార్పొరేట్ యాప్‌లను బలవంతంగా డౌన్‌లోడ్ చేయించి, వేతనాలు తగ్గిస్తూ మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కనీస వేతనం ఇవ్వకుండా కేవలం "గౌరవ వేతనం" పేరుతో ?500 నుంచి ?5000 వరకు మాత్రమే చెల్లించడం దారుణమని పేర్కొన్నారు. మార్ట్ పేరుతో వసూలు చేసిన 66 లక్షలు ఏవిధంగా ఖర్చయ్యాయి? అన్న వివరాలు చెప్పకుండా, సమస్య పరిష్కరించకుండా, యాప్‌ల పేరుతో అవమానాలు, ఇబ్బందులు సృష్టించడం ఆపాలని మెప్మా అధికారులను డిమాండ్ చేశారు. పొదుపు గ్రూపులకు యూనిట్‌లు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక స్వావలంబనకు సహాయం చేయాల్సింది పోయి, ధనార్జనే లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారని వేదికలో నాయకులు విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ మెప్పు కోసం ఆర్‌పీలను వేధించడం వెంటనే ఆపాలని సూచించారు.ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జె.దివాకర్ మాట్లాడుతూ, ఆర్‌పీల డిమాండ్లు న్యాయమైనవని, పోరాటం విజయవంతం అయ్యే వరకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని చెప్పారు. సీఐటీయూ నాయకుడు ఎం. గోపాల్ మాట్లాడుతూ ఆశ, అంగన్‌వాడీ కార్మికుల్లా ఐక్యతతో పోరాడితే తప్పకుండా మీ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు సి.మంజుల, కన్యక, బి.జ్యోతి, రాజేశ్వరి, గౌతమి, లలిత, ముంతాజ్, సోనీ, మహేశ్వరి, రేణుక తదితరులు, పొదుపు సభ్యులు సీతమ్మ, రాధిక, పల్లవి, పద్మావతి, గీత, విజయలక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# మంగంపేటలో రచ్చబండ కార్యక్రమం.









**ఓబులవారిపల్లి నవంబర్ 22 రిపబ్లిక్ న్యూస్**

ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామంలో రసబండ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం మంగంపేట గ్రామం నందు రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న లివైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ప్రభుత్వ విప్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు, కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలందరూ తెలుగుదేశం ప్రభుత్వం దుర్మార్గంగా అన్యాయంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు చేస్తున్న కుట్రను రాబోయే ఎన్నికలలో మీ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడం వల్ల ఎంతో మంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని తెలుగుదేశం ప్రభుత్వం పేద బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ వర్గాలను దృష్టిలో ఉంచుకొని మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ ఆపాలని లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, ఆరోపించారు, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కార్యకర్తలు విరివిగా రచ్చబండ కార్యక్రమంలో సంతకాలు చేయాలన్నారు కార్యక్రమంలో, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి,సర్పంచ్ సుధాకర్,సిగమాల సతీష్ కుమార్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి,లావు ప్రభాకర్, మేకల రమణ నరసింహులు, ఆనంద్, తదితరులు భారీగా పాల్గొన్నారు

### పిడుగు పడి గాయపడ్డ యువతి.





**ఓబులవారిపల్లి నవంబర్ 22 రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లి మండలం పున్నాటి వారి పల్లి గ్రామం అరుంధతి వాడకు చెందిన గొడుగునూరు గౌరమ్మ సాయంత్రం పశువులను మేపుతుండగా పిడుగుపాటుకు గురై తీవ్రంగా గాయపడ్డారు వయసు సుమారు 35 సంవత్సరాలు, ఆమెకు భర్త గతంలోనే చనిపోయారు బ్రతుకుతెరువు కోసం పశువులను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు సంఘటన తెలుసుకున్న ఓబులవారిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పున్నాటి వాసుదేవ రెడ్డి, ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మొ ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి బాధితులను కలిసి వారికి ధైర్యం చెప్పి కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు వైద్య ఖర్చుల నిమిత్తం బాధితురాలికి వారు ఆర్థిక సహాయం అందజేశారు, బాధితురాలికి అన్ని విధాల సహాయ సహకారాలు చేస్తామని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడువారికి హామీ ఇచ్చారు పేదలకు తోడుగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహర్షి దయానంద గురుకుల పాఠశాలలో

# ఘనంగా సత్య సాయి జయంతోత్సవాలు.

### అత్యంత ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు.

**గుత్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్ )**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని మహర్షి దయానంద గురుకులం మరియు మహర్షి విద్యా వికాస్ పాఠశాలల్లో శనివారం కరస్పాండెంట్ వేదమూర్తి,టీ.విద్యాసాగర్, మరియు మహర్షి విద్య వికాస్ ప్రెసిడెంట్ శశికళ ఆధ్వర్యంలో మహర్షి విద్యా వికాస్ పాఠశాల హెచ్ఎం జ్యోత్స్న, మహర్షి దయానంద గురుకులం పాఠశాల హెచ్ఎం రఫీక్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా శ్రీ సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం చిల్డ్రన్స్ డే ని పురస్కరించుకొని చిల్డ్రన్స్ డే వేడుకలను అత్యంత



ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహర్షి విద్యా వికాస్ మరియు మహర్షి దయానంద గురుకులంలో ఈ నెల 17 నుంచి 22 వరకు శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. మానవ సేవయే %-% మాధవ సేవ" అనే స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన భగవాన్ "శ్రీ సత్యసాయి బాబా" శత జయంతి వేడుకలను మా పాఠశాలలో జరగడం చాలా ఆనందదాయకం అన్నారు. ప్రపంచానికి ఆధ్యాత్మికతను, సేవాభావాన్ని పెంపొందించి, సమాజ సేవ, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం ఆయన తలపెట్టిన కార్యక్రమాలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఆయన మన మధ్య వ్యక్తిగతంగా లేకపోవచ్చు, కానీ ఆయన స్ఫూర్తి మనందరికీ మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుందని విద్యార్థులకు సూచించారు.ప్రతిరోజు విద్యార్థులతో శ్రీ సత్య సాయి బాబా చేసిన బోధనలను పాటించారు. విద్యార్థులు వేసిన సత్యసాయిబాబా వేషధారణ ఎంతగానో ఆకట్టుకున్నాయి.పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహర్షి విద్యా వికాస్, మరియు మహర్షి దయానంద గురుకులం పాఠశాల కరెస్పాండెంట్ వేదమూర్తి, టీ.విద్యాసాగర్, మహర్షి విద్యా వికాస్ పాఠశాల ప్రెసిడెంట్ శశికళ, హెచ్ఎం జ్యోత్స్న, హెచ్ఎం రఫీక్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావు కుటుంబాన్ని ,వేల్పుల సుధాకర్ కుటుంబానికి ఎమ్మెల్యే సౌమ్య పరామర్శ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**

చందర్లపాడు, కోనాయపాలెం ఇటీవల మృతి చెందిన మల్లంపాటి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శిం చారు. కూటమి నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, వారి దుఃఖసమయంలో భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్, కూటమి నేతలు పాల్గొన్నారు.

చందర్లపాడు, కోనాయపాలెం: గ్రామానికి చెందిన వేల్పుల సుధాకర్ ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పరామర్శించారు. కూటమి నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆమె, ఈ కష్టసమయంలో మనోబలాన్ని కోల్పోకూడదని సూచించారు. సుధాకర్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో %ూూజూ% చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన కళాకడ మండలం కోన గ్రామ SC స్మశాన వాటికను కాపాడండి

### -జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు

**కళాకడ 22,నవంబర్ (రిపబ్లిక్ న్యూస్)**

కలకడ మండలం కోన గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 394 లో ఎస్సీలకు కేటాయించిన స్మశాన వాటికను ఒక ప్రైవేట్ వ్యక్తి కబ్జా చేసి తన పొలానికి దారి వేశారని గత నెల జిల్లాలో జరిగిన డీవీఎంసీ సమావేశంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ దృష్టికి తెలియజేయడంతో కలెక్టర్ గారు వెంటనే స్పందించి కబ్జాకు గురైన ఎస్సీలకు కేటాయించిన స్మశాన వాటికకు హద్దులు చూపించాలని కలకడ మండల తహసిల్దార్ కు ఆదేశించడంతో తక్షణమే తహసీల్దారు మండల సర్వేయర్ దేవి నీ సంఘటన స్థలాన్ని పరిశీలించాలని ఆదేశించడంతో ఈరోజు మండల సర్వే దేవి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులతో కలిసి కోన పంచాయితీ ఎస్సీ



కాలనీ వాసులకు కేటాయించిన స్మశాన వాటికను పరిశీలించడం జరిగిందని అందులో కొంత కబ్జాకు గురైందని త్వరలో ఎస్సీలకు కేటాయించిన స్మశాన వాటికను సర్వే చేసి హద్దులు చూపిస్తామని తహసిల్దార్



దేవి తెలిపార పాలకుంట ని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామకృష్ణ, కలకడ మండల తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాదు రామాంజులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత-సేవాభావంతో ప్రజలకు సేవలు అందించాలి

### అఖిల భారత సేవాధికారులకు సూచనలు చేసిన కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 22)**

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా నిబద్ధత మరియు సేవాభావం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అఖిల భారత సర్వీసుల అధికారులకు సూచించారు.

తెలంగాణలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 16 మంది ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్, ఐఈఎస్ తదితర అధికారి బృందం అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించేందుకు శనివారం కర్నూలు జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌తో సమావేశమయ్యారు.జిల్లా ప్రాముఖ్యత, పారిశ్రామికాభివృద్ధి, అక్షరాస్యత తదితర అంశాలను వారికి కలెక్టర్ వివరించారు. పరిపాలనలో మానవీయ కోణంతో, సానుకూల దృక్పథంతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆమె సూచించారు. మనం పనిచేసే ప్రాంతాల అభివృద్ధి కి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జడ్పీ సీఈవో నాసరెడ్డి, 16 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ అమలు ఉత్తర్వు లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవలి.

### సిఐటియు ధర్నా.

**ఓబులవారిపల్లి నవంబర్ 22 రిపబ్లిక్ న్యూస్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను అమలులోకి తెస్తూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏపీఎండిసీ కార్మికులు మంగంపేట ఏపీ ఎండిసీ ఆవరణంలో శనివారం ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా, సిఐటియు అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు, ఏపీ ఎండీసీ, జేఏసీ పోరాట కన్వీనర్, ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న, 29 కార్మిక చట్టాలను, నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,పలుమార్లు సమ్మెలో నిరసనలు తెలియజేసిన కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది అన్నారు. బీహార్ ఎన్నికల్లో బిజెపికి, మెజార్టీ వస్తానే, అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్లకు, పెట్టుబడుదారులకు, అనుకూలంగా, కార్మిక చట్టాలకు వలస పాలన బానిస చట్టాలను తీసుకొచ్చారన్నారు. పాత చట్టాలను ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్స్ తెస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదంతా పచ్చి అబద్ధం అన్నారు.వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మిక వర్గం మీద రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్స్ లో అనేకమైన కార్మిక వ్యతిరేక




మార్పులను చేసి అందులో భాగంగా ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లే-ఆఫ్ చేయాలన్నా, లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగాకొత్త చట్టం మార్చారు. అంటే 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చు. ఈ విధంగా మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఆయుధం గా ఈ చట్టాలు ఉపయోగపడుతుందన్నారు. పని గంటలు, ఎనిమిది గంటల నుండి, 12 గంటలకు పెంచడం, ఓటి రద్దు చేయడం, సమ్మె నోటీసు, 14 రోజుల నుండి 60 రోజుల ముందు ఇవ్వాలని చెప్పడం. సమ్మె హక్కును, నిర్వీర్యం చేయడం. ఏడు మంది కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే, విధానం నుండి, 10 శాతం, లేదావందమందికి పెంచడం, ఫ్యాక్టరీల, తనిఖీ లేకపోవడం, ఫిక్షుడు టరుమ్స్ ఎంప్లాయ్మెంట్ , శాశ్వతంగా ఔట్సోర్స్ కార్మికుల గా, కొనసాగడం.ఇష్టానుసారం కార్మికులను తొలగించడం, యాజమాన్యలకు అనుకూలంగా చట్టాలు మార్చాయనరు. అందుకే ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘం సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తూ కార్మిక నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతున్నాయి. లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎండిసి పోరాట యూనియన్ నాయకులు, పులగంట్ రమణయ్య హరికృష్ణ, బి హరి, సందీప్ రెడ్డి, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం శ్రీనివాసులు, మావిళ్ళ రాధా, జి వెంకటేష్, త్రివేణి మైనింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, పులగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు, సురేంద్ర , విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల విజయానికి నూతన కమిటీలు కృషి చేయాలి

### : నాగేశ్వర్ నాయుడు



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 22 రిపబ్లిక్ న్యూస్**

పంచాయితీ నూతన కమిటీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయానికి కృషి చేయాలని రాష్ట్ర పాల ఏకిరిల కార్పొరేషన్ చైర్మన్ చౌడేపల్లి మండల సంస్థ గత ఎన్నికల పరిశీలకుడు నాగేశ్వర్ నాయుడు అన్నారు. మండలంలోని దిగువపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్నికలకు ముందు కూటమి పార్టీల ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ముఖ్యంగా శ్రీ శక్తి మహిళలందరికీ ఉచిత బస్సు కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ఆర్టీసీకి శ్రీ శక్తి గాను రూ 400 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు అదేవిధంగా ఇచ్చిన వాగ్దానాలతో పాటు ప్రకటించని హామీలను సైతం అందించిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాబోయే ఎన్నికలలో అయినా తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించేలా కృషి చేయాలని పార్టీ కేడర్ కు సూచించారు అనంతరం దిగువపల్లి సంస్థాగత ఎన్నికలలో భూషణంను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కె ఎస్ ఎస్ సభ్యుల బాధ్యతలను సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు హరి రాయల్, పుంగనూరు మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, తెలుగుదేశం పార్టీ యువ నేత మాదిరాజు ప్రదీప్ రాజు, మాదిరాజు లక్ష్మణ పతిరాజు, బోయకొండ సుబ్బు ,సోము, రెడ్డి ,శివ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

### బాలలు మన జాతీయ సంపద

### కాపాడవలసిన బాధ్యత అందరిది

### ఆర్.డి.టి డైరెక్టర్ డాక్టర్.విశాల ఫెర్రెర్.

**అనంతపురం బి కే సి, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):**

మండల కేంద్రంలో స్థానిక ఆర్.డి.టి బధిరుల ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.డి.టి మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రెర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మంజునాథ్, ఆర్.డి.టి డైరెక్టర్స్ మోహన్ మురళి, మహమ్మద్ రఫీక్, లక్షణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విశాల ఫెర్రెర్ మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. బాలలు కుడా తమ హక్కులను, భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు ఎదుగుతూ ప్రతి ఒక్కరు అత్యన్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.




ఆర్ డి టి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలని ఏర్పాటు చేసి పిల్లలకు, తల్లిదండ్రులకు సమాజంలో పిల్లల సమస్యల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంలో ఆమె ఈ ఏడాది అంతర్జాతీయ బాలల దినోత్సవ థీమ్ అయిన "ఎవరి చిల్డ్ , ఎవరి రైట్" మరియు "మై డాడీ , మై రైట్స్" ను ప్రస్తావిస్తూ "ప్రతి పిల్లవాడి హక్కు ప్రతి రోజూ గౌరవించబడాలన్నారు. పిల్లలు సురక్షితంగా, రక్షితంగా, గౌరవంతో పెరిగే వాతావరణం కల్పించడం సమాజం మొత్తానికి ఉన్న పెద్ద బాధ్యత అని తెలిపారు. పిల్లల ప్రతి రోజును వారి హక్కుల రోజుగా మార్చేందుకు మనందరం కలిసి పనిచేయాలని కోరారు .




**బాల్యవివాహాల నిర్మూలనకు శ్రద్ధ చూపాలి**

జిల్లా బాలల పరిరక్షణ అధికారి మంజునాథ్ మాట్లాడుతూఆర్ డి టి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాలల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనకు శ్రద్ధ చూపడం ఎంతో అభినందనీయమని తెలిపారు. అనంతరం ఆటల పోటిలలో గెలుపొందిన చిన్నారులకు ముఖ్య అతిథుల చేత బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కౌన్సిలర్ హేమలత, అసిస్టెంట్ డైరెక్టర్ ఉగంధర్ నాయుడు, ఆర్ డి టి కోఆర్డినేటర్స్ ఆదినారాయణ, అరుణ,గీత,కృష్ణయ్య,సుదీర్ రెడ్డి, రిజినల్ ఇంజినీర్ జ్యోతి,ప్రధానోపాధ్యాయులు నరేంద్ర, ప్రాథమిక, ఉన్నత పాఠశాలఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రాజనాల బండ పై విశేష పూజలు

**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 23 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్రంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన మండలంలోని రాజనాల బండ పై శనివారం విశేష పూజలు జరిగాయి. టీటీడీ ఆధ్వర్యంలో ఉదయాన్నే ప్రధానార్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ నరసింహ స్వామి క్షేత్రపాలకుడు ప్రసన్న ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదాలు వేసుకొని వెళ్లారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు టీటీడీ సిబ్బంది సేవలు అందించారు.



# సీఎం చంద్రబాబును కలిసిన పాణ్యంఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్)**

శనివారం విజయవాడ లో సీఎం నారా చంద్రబాబు నాయుడు ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగ పాణ్యం నియోజకవర్గం అభివృద్ధి కొరకు పలు ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు , సమస్యలన్నీ పరిష్కరిస్తాను' అని హామీ ఇచ్చారు

# 19 విడత ఓర్వకల్లు సోషల్ ఆడిట్ కోఆర్డినేషన్ సమావేశం





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండలంలో శనివారం 19వ విడత సోషల్ ఆడిట్ కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, కన్వర్జెన్స్ అధికారులు, పిఆర్ ఏఈ, డిప్యూటీ ఎంపీడీఓ, ఏపీవో, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. రూ.14.46 కోట్ల రూపాయల పనులకు గ్రామపంచాయతీ వారిగా ఆడిట్ చేసి, తర్వాత గ్రామసభల్లో చర్చించి షెడ్యూల్ రూపొందిస్తామన్నారు.

# జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడిగా గాజెంగి నందయ్యనియామకం

**రాయికల్ పట్టణం, నవంబర్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**



జగిత్యాల జిల్లా పొలాస గ్రామానికి చెందిన గాజెంగి నందయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బిసి వర్గానికి చెందిన సర్పంచిగా ఎంపిటిసిగా ( ఆయన కుటుంబ సభ్యులు) పదవులు చేపట్టిన గజంగి నందయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించారు డిసిసి అధ్యక్షులుగా నియమించారు, గాజెంగి నందయ్య వారు చేస్తున్నటువంటి సేవ కార్యక్రమాలు పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా నియమిస్తున్న విధానాన్ని ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చిన వెంటనే స్పందించి ఆ కార్యకర్త యొక్క కుటుంబానికి అండదండలుగా ఉంటూ మేమున్నాము మేము వెనకాల అంటూ ధైర్యం ఇస్తూ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడంలో జగిత్యాల జిల్లాలోని మొదటి స్థానంలో ఉన్నటువంటి పార్టీ సీనియర్ నాయకుడు గా గుర్తింపు తెచ్చుకొని అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండి పార్టీలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ కార్యనిర్వహణ క్రమంలో జగిత్యాల జిల్లాలోని అనేకమంది ప్రజల మనసుల్లో నిలిచిపోయిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్న గాజె%శీ%గి నందయ్య జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులుగా నియమించ పడడం గర్వ కారణంగా చూస్తూ కాంగ్రెస్ పార్టీ ఆయనపై ఎంతో బాధ్యతతో కూడినటువంటి పదవిని అప్పగించి పార్టీని ముందుకు తీసుకపోవడంలో మరింత కృషి చేయాలని దృఢ సంకల్పంతో పార్టీ అధిష్టానం ఆలోచన చేసి ఈ పదవనీయడం చాలా సంతోషదాయకారంగా జగిత్యాల జిల్లా ప్రజలు భావిస్తున్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 22 రిపబ్లిక్ న్యూస్**

మండల కేంద్రమైన చౌడేపల్లిలోని కళ్యాణ మండపాల్లో జరుగుతున్న వివాహ మహోత్సవాలకు మాజీమంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. స్థానిక బైసాని కళ్యాణ మండపంలో సోమల మల్లికార్జున రెడ్డి కుమారుడు శ్రీ లక్ష్మీ శ్రీనివాస కళ్యాణం మండపంలో పి.ఎల్ కొత్తూరు ఆర్ నర్సింహారెడ్డి కుటుంబంలోని వివాహ మహోత్సవాలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జంగాలపల్లి రమణ, చంద్ర, శంకరనారాయణ ,కృష్ణమూర్తి, పవన్ రాయల్ ,షంషీర్, శంకరప్ప అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కేతవరం లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు.

## -ఏకగ్రీవంగా ఎన్నికైన ఐదుగురు పాలకమండలి సభ్యులు.

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్)**

శనివారం నాడు ఓర్వకల్లు మండలం : మండలంలోని కేతవరం గ్రామంలో కేతవరం లేబర్ కాంట్రాక్టు కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పాలకమండలి సభ్యుల ఎన్నిక కోసం శనివారం కో-ఆపరేటివ్ సొసైటీ అధికారులు సీనియర్ ఇన్స్పెక్టర్/ఎన్నికల అధికారి జి.రామక్రిష్ణయ్య, అసిస్టెంట్ రిజిస్టర్ డి. నాగ రమణయ్య, ఎ. ఆర్. రాజయ్య, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్, ట్రైని ఎస్ఐ అనిల్ కుమార్ శాంతి భద్రతల మధ్య ఐదుగురు పాలకమండలి సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు. పాలకమండలి ఐదు స్థానాలకు గాను మేకల రంగస్వామి, బి.వెంకటేశ్వర్లు, టి.సూర్యనారాయణ, జి.శ్రీధర్, బి.నాగరాజులు ఐదుగురి నామినేషన్లు మాత్రమే రావడంతో ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులకు ఎన్నికైనా ధ్రువీకరణ



పత్రాన్ని ఎన్నికల అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ మాజీ కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ 1984లో ఏర్పాటైన సొసైటీ గని కార్మికుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని మధ్యలో కొంత ఇబ్బందులు జరిగాయని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహకారాలు అందించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలు నిర్వహించిన కో ఆపరేటివ్ సొసైటీ అధికారులకు, భద్రత కల్పించిన ఎస్సై, ట్రైనీ ఎస్సై, పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికైన పాలకమండలి సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేసి సొసైటీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన పాలకమండలి సభ్యులు మేకల రంగస్వామి, బి.వెంకటేశ్వర్లు, జి.శ్రీధర్, టి.సూర్యనారాయణ, బి.నాగరాజు, సొసైటీ సభ్యులు, గని కార్మికులు బి.నాగన్న,జి. మధు, బుగ్గ రాముడు, వెంకటస్వామి, లలితమ్మ, నాగమ్మ, తిమ్మక్క, పెద్ద మద్దిలేటి, అహ్మద్ రసూల్, ఈశ్వర్, భాస్కర్, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర కింద10 లక్షలతో నలకదొడ్డి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే గ్రామపంచాయతీలో అభివృద్ధి





**పత్తికొండ ప్రతినిధి, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్)**

శనివారం రాష్ట్రంలో గ్రామపంచాయతీలు కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ అన్నారు.పత్తికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామపంచాయతీలో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ.శ్యాంకుమార్ ఆదేశాల మేరకు నలకదొడ్డి గ్రామపంచాయతీకి స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద 10,లక్షల రూపాయలతో ట్రాక్టరు వచ్చిందని నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన,రాజశేఖర్ అన్నారు.స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతికి ట్రాక్టర్ మంజూరు చేయడంతో.శనివారం బత్తిన లోక్ నాథ్,బత్తిన రాజశేఖర్ లు హాజరై వారి చేతుల మీదుగా ట్రాక్టర్ ను.లాంఛనంగా ప్రారంభించి గ్రామపంచాయతీ సిబ్బందికి పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన చెత్తను తరలించేందుకు వీటిని వినియోగించాల్సి ఉందని ఎక్కువ జనాభా ఉన్న ప్రతి పంచాయతీకి ఒకటి చొప్పున కేటాయించిందని అన్నారు.ఈ ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లో సేకరించిన చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకున్న విషయం విదితమే.ఇప్పటివరకు చిన్న వాహనాల్లో మాత్రమే సేకరిస్తూ వస్తున్నారు.ఇప్పుడు జనాభా అధికంగా ఉన్న గ్రామాలకు ట్రాక్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాలు శుభ్రంగా ఉండటంతోపాటు ఏరోజుకారోజు గ్రామంలోని చెత్తను తరలించేందుకు దోహదపడనున్నాయి అన్నారు.పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి కేఈ. శ్యాంకుమార్ తోనే అభివృద్ధి చెందుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శిలు దివ్య,వెల్ఫేర్ అసిస్టెంట్ ఎర్రన్న,గ్రామ టిడిపి నాయకులు రఘు శేఖర్,బత్తిన హరి వర్ధన్, దశరథ్.మల్లీ.తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన

## సైబర్ నేరగాళ్ల బెదిరంపులకు లొంగవద్దు -హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్, **పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**

సైబర్ నేరాలను అడ్డుకునేందుకు సరికొత్త కార్యక్రమానికి హైదరాబాద్ సీపీ సజ్జనార్ శ్రీకారం చుట్టారు. చార్మినార్ వద్ద నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీ మీడియాతో మాట్లాడుతూ.. చారిత్రాత్మక చార్మినార్ వద్ద ప్రతి శని, మంగళవారం గడపగడపకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. చార్మినార్ వద్ద సైబర్ క్రైమ్‌పై అవేర్‌నెస్ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించే ప్రయత్నం చేశామన్నారు. అవగాహన లేక చాలామంది సైబర్ నేరాల బారిన పడుతున్నారని తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే ప్రతి రోజు కోటి రూపాయలు సైబర్ నేరాల్లో పోగొట్టుకుంటున్నారని వెల్లడించారు. ఓటీపీ ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ అరెస్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అందరూ అవగాహన, అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరస్తులు కాల్ చేసి బెదిరిస్తే భయపడ వద్దన్నారు. భయపడితే అది సైబర్ నేరస్తుల బలం అవుతుందని చెప్పుకొచ్చారు. ప్రైవేట్ ఫోటోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయవద్దని.. అలా చేస్తే మిమ్మల్ని ట్రాప్ చేసి మోసం చేసే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ సింబా పేరిట వాలంటరీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

# మరోమారు షాక్ ఇచ్చిన బంగారం ధరలు

## ఒక్కరోజే పది గ్రాములపై 1800 పెరుగుదల

హైదరాబాద్, **పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)** బంగారం కొనాలనుకునే వారికి ధరలు వరుస షాక్‌లు ఇస్తున్నాయి. తగ్గినట్టే తగ్గి భారీగా పెరుగుతున్నాయి. బంగారం ధరలుగతం పోల్చుకుంటే శనివారం భారీగా పెరిగాయి. ఒక్క రోజులోనే ఏకంగా పది గ్రాములపై 1800 రూపాయలు పెరిగింది. శుక్రవారం పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,23,980 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 22 క్యారెట్ల బంగారం ధర 1,13,650 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 18 క్యారెట్ల ధర 92,900 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,25,840 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల ధర 1,15,350 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర 94,380 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. 100 గ్రాములపై 300, కేజీపై 3 వేల రూపాయలు పెరిగింది. నిన్న(శుక్రవారం) 100 గ్రాముల వెండి ధర 16,100 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,61,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో 100 గ్రాముల వెండి ధర 16,400 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ ధర 1,64,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది.



------

# కవులు రచయితలు కళాకారుల సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలు..

**సాంస్కృతిక కళా సంపదలు భావితరానికి వన్నెతగ్గని వనరులు..**

**కళాకారులను ప్రోత్సహించడంలో భాగస్వాములు కండి..**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**మండలి బుద్ధ ప్రసాద్‌లు**

విజయవాడ, **పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**:కవులు రచయితలు కళాకారులు అందిస్తున్న సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలని భారత సంస్కృతి సాంప్రదాయాలు భావితరానికి తరగని వనరులవంటివని కవులు, రచయితలు, కళాకారులను ప్రోత్సహించడంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కొహాన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు అధ్యక్షతన



జరిగిన సభలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులను అందించిన సాంస్కృతి రచన కళా సంపదలు భావితరానికి తరగని వనరులలాంటివన్నారు. రచయితలు కళాకారులు కళలను ఆదరించిన ప్రదేశం ఎప్పటికి ప్రజ్వరిల్లుందన్నారు. ఆధునిక జీవనశైలిలో మసకబారుతున్న కళలు, సాంస్కృతిక కళా సంపదను పరిరక్షించుకుంటూ వాటిని భావితరాలకు అమూల్యమైన వారసత్వ సంపదగా అందించేందుకు కవులు, రచయితలు, కళాకారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మల్లెతీగ సాహిత్య సేవ సంస్థ కవులు రచయితలు కళాకారులు కార్టూనిస్టులను ప్రోత్సహించేందుకు కథలు కవితలు కార్టూల పోటీలను నిర్వహించి జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన మల్లెతీగ సాహిత్య సేవ సంస్థ కన్వీనర్ కలిమిశ్రీ ఇతర సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చేవారికి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహయ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గొప్ప సాంస్కృతిక కేంద్ర బిందువైన విజయవాడ నగరం కవులు రచయతలు కళాకారులకు పుట్టినిల్లువంటిదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కూచిపూడి నృత్యం ఉమ్మడి కృష్ణాజిల్లాకు కేంద్ర బిందువుకావడం జ్ఞాన పీఠం అవార్డు గ్రహీతలు, గాయక రత్నాలు, ఘన చరిత్ర కలిగిన ఎందరో జానపద కూచిపూడి భరతనాట్య కళాకారులు రచయతలు కవులు సినిరంగ కళాకారులు పుట్టినట్టువంటి గడ్డపై జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించడం గర్వకారణమన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రప్రంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్‌టి రామారావు స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి సాంస్కృతిక రంగాన్ని ప్రాధాన్యతనిచ్చి కవులు రచయతలు కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు మరిన్ని నిధులను కేటాయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కళా రంగానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చేలా తనవంతు కృషిచేస్తానన్నారు. తెలుగు భాషను పరిరక్షించేందుకు బడి ఏలుబడిలలో తెలుగు భాషను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.




## ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

**బండి ఆత్మకూరు,నవంబర్ 22,( రిపబ్లిక్ న్యూస్):-** విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని బండి ఆత్మకూరు మండల విద్యాశాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది నిరసన బాట పట్టారు. ఇందులో భాగంగా శనివారం ఎంఆర్సి సిబ్బంది, ఎంఐఎస్, డిటిపి, అకౌంటెంట్, సిఆర్ఎంటిఎస్, మెసెంజర్, కేజీబీవీలో పనిచేస్తున్న సిబ్బందితోపాటు పిటిఐ ఉపాధ్యాయులు అందరూ కలిసి విద్యాశాఖ కార్యాలయం వద్ద కాసేపు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 24న జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అందరం కలిసి సమాయత్త కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అందరికీ హెచ్ఆర్ పాలసీతో పాటు మినిమం టైం స్కేల్ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ వయసును 62 కు పెంచి గతంలో జరిగిన సమయం ఒప్పందాలను పూర్తిగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే సమగ్ర శిక్షలోని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ శాంతియుత నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు మండల అధ్యక్షులు అనురాధ తదితరులు పాల్గొని మండల అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

## చామకాలువ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జెసి కొల్లా బత్తుల కార్తీక్





**నంద్యాల బ్యూరో, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల పట్టణంలోని చామకాలువకు కేటాయించిన భూమిని కొంతమంది ఆక్రమదారులు ఆక్రమించుకుంటున్నారనే ఫిర్యాదులు రావడంతో శనివారం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ చామకాలువకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....గతంలో చామకాలువకు వరద నీరు వచ్చిన సమయంలో నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. దీంతో చామకాలువకు రక్షణ గోడ ఏర్పాటు చేసేందుకు కాలు ఆనుకుని భూసేకరణ చేయడం జరిగింది. ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకుంటున్నారన్న ఫిర్యాదు రావడంతో వెంటనే జాయింట్ కలెక్టర్ ఆ ప్రాంతాన్ని రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇక్కడ ఎటువంటి ఆక్రమణలు జరగడానికి వీలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు.మరియు మున్సిపల్ కార్యాలయం వెనుక వైపు ఉన్న సర్వే నెంబర్ 415 నందు 50 సెట్ల స్థలంలో ఇస్కాన్ వారు టెంపుల్ నిర్మించేందుకు స్థలం కావాలని కోరడం జరిగిందన్నారు. ఈ స్థలాన్ని కూడా జాయింట్ కలెక్టర్ పరిశీలించి రెవెన్యూ అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

## స్పష్టమైన ఓటర్ల జాబిత రూపకల్పనకు సహకరించండి

**రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోండి**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జనసేన పార్టీ ప్రతినిధి రవి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ప్రదీప్, బిఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, సిపిఐ పార్టీ ప్రతినిధి పి.నరసింహులు, టిడిపి పార్టీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ స్పష్టమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రశ్నలు సహకరించాలన్నారు. అదేవిధంగా ఫార్మ్స 6, 7, 8 లను పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఓ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని వారు స్థానిక ఓటరు అయి ఉండాలని, అలా లేని పక్షంలో నియోజకవర్గ అభ్యర్థులను బూతు లెవల్ ఏజెంట్లుగా నియమించుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఓ తెలిపారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ కు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదించడం జరిగిందన్నారు.రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపల్, పంచాయితీ ఎన్నికలలో ఈవీఎం మిషిన్లకు బదులుగా బ్యాలెట్ పేపర్లను ఏర్పాటు చేసేలా చూడాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు డిఆర్ఓకు నివేదించారు.

## తల్లిలాంటి ప్రేమను అంగన్వాడీ కేంద్రాలు అందించాలి

**అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి**

**తాజా కాయగూరలు, విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలి**

**అంగన్వాడీ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, నవంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు తల్లిలాంటి ప్రేమను అందజేయాలని సిడిపిఓ, సూపర్వైజర్లను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, అపార్ ఐడి, అభా ఐడి, ప్రీస్కూల్ అటెండెన్స్ తదితర అంశాలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి లీలావతి, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమావేశాల్లో ఎక్కువ శాతం విద్యా, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించడం జరుగుతోందన్నారు. ఈ అంశాన్ని బట్టి ప్రభుత్వాలు స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందో తెలుసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఎన్నో వేల కోట్ల రూపాయలతో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందించే ఆహారం వల్ల దేశ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉండాలని, అంతేకుండా పరిసరాలతో పాటు టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు తాజా కాయగూరలతో పాటు వారి వయస్సును బట్టి విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలని, వాటి ద్వారా పిల్లలు ఉత్సాహవంతులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. టీనేజ్ గర్భాలకు సంబంధించి బనగానపల్లె, డోన్, ఆళ్లగడ్డలో ఎక్కువ శాతం కేసులు నమోదు అవుతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సిడిపిఓలను కలెక్టర్ ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా 6 నెలల నుండి 3 సం.లు, 3 సం.ల నుండి 6 సం.ల వయస్సు ఉన్న పిల్లలు ఎంత మంది ఉన్నారు అనే వివరాలను సోమవారం సాయంత్రం నాటికి అందజేయాలని సిడిపిఓ, సూపర్వైజర్లను కలెక్టర్ ఆదేశించారు. సదరు డేటాను అనుసరించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అదే విధంగా రానున్న రోజుల్లో అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించడం జరుగుతోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు పునరావృతం జరిగిన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందోని సిడిపిఓలు, సూపర్వైజర్లను కలెక్టర్ హెచ్చరించారు.అనంతరం సఖి వన్ స్టాప్ సెంటర్, మిషన్ వాత్సల్య, పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలు తదితర అంశాలపై కులకుశంగా చర్చించారు. అదే విధంగా దత్తత ప్రక్రియకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించండి.

**నవంబర్ 24 నుంచి మీకోసం రైతన్న**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతోత్సవాలను జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్లో జిల్లా ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ప్రతి మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో శ్రీ సత్యసాయి సేవా సంఘాల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గుర్తింపు కల్పించిన ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని, భక్తి, సేవామయ వాతావరణాన్ని సృష్టించేందుకు కృషి చేయాలన్నారు. ఈ ఉత్సవాల ద్వారా ప్రజల్లో భక్తి, సేవా భావనలు మరింత పెంపొందించేందుకు ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. ఉత్సవాల పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం, మండల అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రతి అంశాన్ని నాణ్యంగా అమలు చేయాలన్నారు.

**"మీకోసం రైతన్న"**

రైతుల అభ్యున్నతికి దోహదపడే మీకోసం రైతన్న కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి కీలక అంశాలపై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అనుబంధ రంగాల అధికారులతో పాటు గ్రామ సచివాలయ సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, రోజుకు కనీసం 30 మంది రైతులను ప్రత్యక్షంగా కలిసి చైతన్యవంతులను చేయాలన్నారు. రైతులను కలిసినప్పుడు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడంతో పాటు, ప్రస్తుత పాటించాల్సిన పంటల పద్ధతులు, అగ్రిటెక్ వినియోగం, ప్రభుత్వ పథకాల వివరాలను వివరించాలని ఆదేశించారు. రైతుసేవా కేంద్రాల ఆధ్వర్యంలో ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల వివరాలు, సాంకేతిక వనరులు తెలియజేసి, వారి సమస్యలకు తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. "జిల్లాలో జరుగుతున్న శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలు, మీకోసం రైతన్న వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో ఆధ్యాత్మికతతోపాటు అభివృద్ధి దిశగా మార్పుని తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలంతా, అధికారులు, రైతులు సమన్వయంతో ముందుకు వచ్చి ఈ ఉత్సవాలు, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ప్రమాదాల స్పాట్ ల పరిశీలన





**మహానంది, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్)** రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి సూచించారు. నంద్యాల – మహానంది, గాజులపల్లె – గిద్దలూరు మార్గాల్లో ఆర్ అండ్ బీ డీఈఈ సురేష్ బాబు, డీఈఈ రవిచంద్ర, జేఈ మునిస్వామి తదితరులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరిగే చోట తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. ప్రయాణీకులు, వాహనదారులు సైతం నల్లమల ఘాట్ రోడ్డులోని ప్రమాదకర మలుపుల వద్ద జాగ్రత్తగా వెళ్లాలన్నారు. అతి వేగం వద్దని, పరిమిత వేగం సురక్షితమని హితవు పలికారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు




**మహానంది, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్)**

అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు అందించడంతో పాటు ఉపాధి పనులు కల్పిస్తామని ఉపాధి హామీ పథకం ఏపీఓ మల్లికార్జున తెలిపారు. మహానంది మండలంలోని 13 గ్రామపంచాయతీల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు జాబ్ కార్డులు అందించనున్నట్లు చెప్పారు. దీంతో పాటు వచ్చే 2025-26 ఏడాదికి ఉపాధి పనులను గుర్తించినట్లు తెలిపారు.

## గ్రామీణ అభివృద్ధిలో గ్రామ సభలు కీలకం






**మహానంది, నవంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్)** గ్రామీణ అభివృద్ధిలో గ్రామసభలు కీలకమని సర్పంచ్ చలం శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మహానంది సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామం అభివృద్ధికి అవసరమైన పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ఇందులో స్థానిక ప్రజలు హౌసింగ్, ఉపాధి హామీ పథకంపై పలు అర్జీలు అందజేసిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, స్థానిక టిడిపి నాయకులు గంగిశెట్టి మల్లికార్జున రావు, పటాల శీను,తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## రాయికల్ వివేకవర్ధిని పాఠశాలలో
# ఎన్ సి సి అవతరణ దినోత్సవ వేడుకలు






**రాయికల్ పట్టణం,నవంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణము వివేకవర్ధిని పాఠశాలలో ఎన్‌సిసి అవతరణ దినోత్సవం జరిగింది కవాతులో పాల్గొనడం ఇతర జిల్లాల విద్యార్థులను కలవడం వల్ల శారీరక బలం మరియు జ్ఞానం లభించాయని ఎన్ సి సి క్యాడెట్లు అన్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కైరం సత్యం మాట్లాడుతూ ఎన్ సి సి అంటే క్రమశిక్షణ సమయ నిర్వహణ పట్టుదల మరియు నిస్వార్థ సేవ పెంపొందిస్తుందని ఎన్ సీసీ సర్టిఫికెట్ ద్వారా విద్యార్థులకు ఉన్నత చదువులు మరియు ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేక రిజర్వేషన్లను అందిస్తుందని పేర్కొన్నారు.ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు రాబోయే విద్యా సంవత్సరంలో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో వివేకవర్ధిని విద్యార్థులు ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో రాయికల్ మండల శాఖ అధ్యక్షుడిగా బొల్లె గంగాధర్



**రాయికల్ పట్టణం,నవంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ లో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో రాయికల్ మండల శాఖ అధ్యక్షునిగా బొల్లె గంగాధర్ ఏంపిక అయ్యారురాయికల్ మండల కేంద్రంలో నేడు జరిగిన తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ కార్యవర్గ ఎన్నికల్లో బొల్లె గంగాధర్ అధ్యక్షునిగా పల్లి రాజేందర్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ జరిగినది ఎన్నికల అధికారిగా లక్ష్మీకాంతం, ఎన్నికల పరిశీలకులుగా వై. గంగాధర్ వ్యవహరించారు

# చేగుంట వడియారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

**చేగుంట వడియారం రైల్వే మార్గాన్ని జీరో యాక్సిడెంట్ జోన్ గా తయారు చేయాలి**
**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**జిల్లా కేంద్రంలోని చేగుంట వడియారం రైల్వే గేటు వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజల ప్రాణ భద్రతను కాపాడటం, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం అత్యవసరమని మెదక్ ఎంపీ అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం రైల్వే పెండింగ్ లో ఉండడం వల్ల ప్రతి సారి వందలాది వాహనాలు రెండు వైపులా నిలిచిపోవడంతో అంబులెన్స్‌లు, అత్యవసర సేవల వాహనాలు తీవ్ర అంతరాయం ఎదుర్కొంటున్నాయన్నారు. రద్దీ సమయంలో పాదచారులు ట్రెక్కులు దాటే పరిస్థితి ఏర్పడి పెద్దా ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. రోడ్డు–రైలు కలిసే స్థాయిలను తగ్గించేందుకు రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌లు, అండర్ బ్రిడ్జ్‌లు నిర్మించడం ప్రమాదాల నివారణకు ప్రధాన చర్యలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు.తక్షణం కాంట్రాక్టర్, సంబంధిత శాఖల ఇంజనీర్లు సమన్వయంతో రోబి పనులు పూర్తిచేసి, సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, సిగ్నలింగ్ వంటి అనుబంధ సదుపాయాలను కూడా సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే శాఖ, ఆర్ అండ్ బీ శాఖ, ఇతర శాఖల అధికారులందరూ సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను వేగవంతం చేయాలని, రాబోయే రోజుల్లో ఈ మార్గంలో "జీరో యాక్సిడెంట్ జోన్" లక్ష్యంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజల రవాణా సౌకర్యార్థం అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, శాఖల అధికారులందరూ పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర కోఆర్డినేటర్ గా రాయికల్ కురుసంగవేణు

**- రాష్ట్ర ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు**



**రాయికల్ పట్టణం నవంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ లో పలు ఆదివాసి సంఘాలలో రాష్ట్రస్థాయిగా ఆర్గనైజేషన్ చేస్తున్న కురుసంగా వేణు ఆదివాసి జాగృతి రాష్ట్ర కోఆర్డినేటర్ గా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఎంపిక చేయడం జరిగింది
ఈ సందర్భంగా కురుసంగ వేణు మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన కవితక్క మరియు లోకిని రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదివాసి ఉద్యమాల పట్ల ఆదివాసి ఆకలి అరుపుల పట్ల పోరాటం చేస్తున్న ప్రతి జాతి బిడ్డకు వందనాలు తెలియజేస్తూ ఎస్టీల్లో వలస కులాలను వ్యతిరేకిస్తున్న ప్రతి ఒక్క సామాజిక వర్గ పోరాటాలకు వారి యొక్క సంఘాలు సమన్వయ పోరాటంలో కలిసి ముందుకు సాగుతాయని అడుగుగంటుతున్న ఆచార వ్యవహారాల సాంప్రదాయాలు ఆదివాసి పండుగలు పద్ధతులను ప్రపంచ ఎల్లలు దాటించే దిశగా ప్రయత్నిస్తూ ముందుకు సాగుతున్న జాగృతి అధ్యక్షురాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదివాసీల కష్టాలను మరియు కన్నీళ్లను తుడిచే దిశగా సాగుతున్న ఆదివాసి ఉద్యమాల ప్రశ్నించే గొంతులోకి తాము ప్రయాణిస్తుంటామని ఆదివాసి లంబాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిత్య నిరంతర శాంతియుత పోరాటాలు సాగుతాయని ఎస్టీల్లో వర్గీకరణకై తాము ఆదివాసి జాగృతి పక్షాన పోరాడుతానని తన ఎంపికకు ప్రత్యక్షంగా పరోక్షంగా కృషిచేసిన ప్రతి ఒక్క ఆదివాసి ఉద్యమ బిడ్డలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

# కిక్ బాక్సింగ్ పోటీలలో రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ







**రాయికల్ పట్టణంనవంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
అస్మిత ఇండియా కేలో లీగ్ 2025 రాష్ట్ర స్థాయిలో జగిత్యాల విరూపాక్షి గార్డెన్ నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీలలో కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు పాల్గొని గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది అని పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు అన్నారు బాలికలు పాయింట్ ఫైట్ విభాగంలోయం మధుప్రియా 1స్ట్ గోల్డ్ మెడల్ ఝాన్సీలక్ష్మి 2ండ్ సిల్వర్ కారుణ్య 2ండ్ సిల్వర్ కైవల్య 2ండ్ సిల్వర్ ఆర్ శివాని 3ర్డ్ బ్రాంజ్ వైశ్యవిక 3ర్డ్ బ్రంజ అంద్యశ్రీ 3ర్డ్ బ్రంజ పి సాన్వికా 3ర్డ్ బ్రంజ్ నీరజాక్షి 3ర్డ్ బ్రంజ్ బి హారిక 3ర్డ్ బ్రంజ చైత్రిక 3ర్డ్ బ్రంజ్ బాలురు పాయింట్ ఫైట్ విభాగంలోబి రుత్విక్ 1స్ట్ గోల్డ్ మెడల్ డి వివేక్ 2ండ్ సిల్వర్ బి మను 2ండ్ సిల్వర్వి అక్షిత్ 3ర్డ్ బ్రంజ్‌కే హర్షవర్ధన్ 3ర్డ్ బ్రంజ్జి వేదంత్ 3ర్డ్ బ్రంజ్ పి కృష్ణ 2ండ్ సిల్వర సాధించారు ఈ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు కరాటే మాస్టర్ సంతోష్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# తాలేల్మ గ్రామంలో అధిక సాంద్రత అధిక సాంద్రత ప్రత్తి ప్రదర్శనలపై క్షేత్ర దినోత్సవం




**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 22( రిపబ్లిక్ న్యూస్ )**
ఈరోజు అందోల్ మండలం, తాలెల్మా గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగుపేట్ వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన ( HDPS ) ప్రత్తి పంటపై క్షేత్ర దినోత్సవము ( CAR - CICR నాగ్ పూర్) నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ గారు మాట్లాడుతూ అధిక సాంద్ర పద్ధతిలో వేసిన ప్రత్తి పంట గురించి రైతులతో మాట్లాడుతూ సాధారణ ప్రత్తి సాగు కంటే ఈ అధిక సాంద్రత ప్రత్తి సాగు పద్ధతిలో సాగు చేస్తే మేలైన దిగుబడి, మొక్కల సంఖ్య పెరిగి, అనగా ఎకరాకు 22,222 లేదా 25,000 మొక్కలు వస్తాయి, తక్కువ పంటకాలము వల్ల ఒకేసారి పూత కాయలు రావడం వలన పంట తొందరగా చేతికి వస్తుంది, తద్వారా గులాబి రంగు కాయ తొల్చు పురుగు బారి నుండి తప్పించుకొని నికర ఆదాయంను పొందవచ్చు అని తెలిపారు,ఈ పద్ధతిలో సాదు చేయడం పూత కాత బాగా వచ్చిందని రైతు తన సాగు అనుభవాలు మిగతా రైతులతో పంచుకున్నారు.కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జి . రామదేవి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో రైతులు మొదటి పంట పూర్తికాగానే రెండవ పంట విత్తుకొనుటకు ఆస్కారం ఉంటుంది అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీహరి, యంగ్ ప్రొఫెషనల్ – 2 రేఖా మనోజ్, యంగ్ ప్రొఫెషనల్ – 1 ఎస్. శ్రీకాంత్, కే.ఆకాష్, నూజివీడు సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ శివ కుమార్, వేద సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ బాలాజీ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రాయికల్ నుండి హైదరాబాద్కు బస్సు ప్రారంభించాలి

**- జగిత్యాల డిఎం ప్రశ్నించిన ప్రముఖ వ్యాపారవేత్త కాలగిరి గంగారెడ్డి**



**రాయికల్ పట్టణం, నవంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ నుండి హైదరాబాద్ కు బస్సు నడపాలని రాయికల్ ప్రముఖ వ్యాపారవేత్త కలగిరి గంగారెడ్డి జగిత్యాల డిపో మేనేజర్ను కోరారు
ఎన్నికల్లో వాగ్దానం చేసారు తప్పనిసరి హైదరాబాద్ బస్సు నడుపుతామని అది ఇంతవరకు సాధ్యం కాలేదు గతంలో రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్ద%శీ%డి భూమరెడ్డి హాయంలో రాయికల్ జగిత్యాల్ కొండగట్టు వేములవాడ సిద్దిపేట్ హైదరాబాద్ అలాగే రాయికల్ పోరుమాళ్ల మేడిపల్లి కోరుట్ల మెట్టుపల్లి ఆర్మూర్ హైదరాబాద్ బస్సులు నడిపారు అప్పుడు గ్రామపంచాయతీగా ఉండే ఆ సమయంలోనే రాయికల్కు ఎనలేని బస్సులు నడుస్తుండే ఇప్పుడు 25 వేలు జనాభా పెరిగిన మండల వ్యాప్తంగా దాదాపు 1లక్ష 20వరకు జనాభా ఉంటుంది రాయికల్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి ఏడు సంవత్సరాలు కావస్తుంది కానీ నేరుగా హైదరాబాద్ బస్సు లేక ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గతంలో కడెం బోర్నా పెల్లి చింతలూరు వడ్డె లింగాపూర్ రాయికల్ అల్లిపూర్ జగిత్యాల్ హైదరాబాద్ నేరుగా సంజయ్ కుమార్ బస్సు ఏర్పాటు చేశారు కానీ జనం లేక అట్టి బస్సును రద్దు చేశారు ఆ సమయంలో కడెం బోర్నపెల్లి నుండీ జనము ఉండరని తెలిసికూడా జగిత్యాల ఆర్టిసి డిపో మేనేజర్ కావాలని వేసి బంద్ చేశారు మేము అడుగేది రాయికల్ నుండీ హైదరాబాద్ కు ప్రొద్దున 5:30కు బస్సు ఏర్పాటు చేయాలనీ తిరుగుప్రయాణముహైదరాబాద్ లో రాత్రి 11:30కు బయలుదేరి రాయికల్ కు నాలుగున్నరకు ప్రొద్దున వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ను మాజీ మంత్రి జీవన్ రెడ్డిని నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవిందును జగిత్యాల డిఎం కోరుట్ల డిఎం రీజినల్ మేనజర్ కరీంనగర్ను కళగిరి గంగారెడ్డి కోరుతున్నారు

# అధైర్య పడకండి అండగా ఉంటా

**హాజీపూర్ లో అనాథలైన పిల్లలచదువు, ఇంటినిర్మాణానికి అయ్యే ఖర్చు బాధ్యత నాదే**

**ఆర్. బీ. ఓ.యల్. సీఈఓ. బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**





**యాలాల..నవంబర్ 22.(రిపబ్లిక్ న్యూస్).** చేవెళ్ల దగ్గర జరిగిన బస్సు ప్రమాదం లో తల్లి దండ్రులు లక్ష్మి, బందెప్ప లను కోల్పోయి అనాధలైన భవాని, శివలీల లను శనివారం ఆర్ బీ ఓ యల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కలిసి ధైర్యం చెప్పాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేసారి తల్లి దండ్రులను కోల్పోవడం చాలా బాధాకరమని ఇటువంటి పరిస్థితి ఎవరికి రాకూడదని వారిని పరామర్శించి వారి పరిస్థితి ని తెలుసుకున్నాడు. ఈ కష్ట సమయం లో అన్ని విధాలుగా సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చాడు. తల్లి దండ్రులను కోల్పోయి న చిన్నారుల భవిష్యత్తు కోసం, చదువు కోసం అవసరమైన సహాయం వారికి అండదండలు అందిచడానికి ఎల్లవేళలా ముందుంటానని హామీ ఇచ్చారు. అనంతరం హాజీపూర్ గ్రామ యువకులు అందరూ కలిసి తమకు తోచిన విధంగా అందరూ కలిసి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందరి తరపున గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అనాథలైన పిల్లలకు అందజేశాడు.ఆయన వెంట హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వికాస్ జోషి, బిచప్ప, అయ్యప్ప, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## వాల్గొండ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు



**మల్లాపూర్ నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలోని పురాతన శ్రీ రామ లింగేశ్వర ఆలయంలో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి గారు ప్రత్యేక పూజలు చేసారు. శనివారం ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికి గర్భగుడిలో ప్రత్యేక పూజలు మరియు అభిషేకం నిర్వహించారు. ఆలయ చరిత్ర గూర్చి వివరించారు. అనంతరం శాలువా తో సన్మానం చేసి, ఆలయం యొక్క ప్రతిమని బహుకరించారు. ఈ పూజ కార్యక్రమం లో మొదటి అదనపు జిల్లా జడ్జి యస్. నారాయణ, మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల్ల పావని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి ఉన్నారు.

# రాయికల్ అయ్యప్ప దేవాలయంలో నేటి నుండి స్వాములకు భిక్ష మొదలు.







**రాయికల్ పట్టణం,నవంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో అయ్యప్ప దేవాలయంలో నేటి నుండి దీక్ష స్వాములకు నివేదితకృష్ణరావు ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున ఇట్టి అవకాశాన్ని స్వాములు అందరూ వినియోగించుకోవాలని అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షురాలు నివేదిత కృష్ణారావు తెలిపారు ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం పూజారి మునుగోటి సాయి శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అయ్యప్ప దేవలయంలో ఘనంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గ%శీ%ద్ర రమాదేవి, ఎనుగందుల రమేష్, సింగని రమేష్ స్వామి,భూక్య రాకేష్ నాయక్ స్వామి, స్వామి,మహిపాల్ స్వామి , రామకృష్ణ, భరత్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి, కటిక సతీష్ స్వామి,తదితరులు పాల్గొన్నారు

# యాలాల నూతన ఎంపీడీఓ గా నాగసాయి శ్రీనిజ

గ్రూప్ 1 అధికారుల కేటాయింపులో భాగంగా ఎంపిక

యాలాల ఎంపీడీఓ గా మొదటి సారి పోస్టింగ్





**యాలాల.. నవంబర్ 22.(రిపబ్లిక్ న్యూస్ ).** వికారాబాద్ జిల్లా యాలాల నూతన ఎంపీడీఓ గా శనివారం నాగసాయి శ్రీనిజ బాధ్యతలు స్వీకరించింది. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన పుష్పలీల ను పంచాయతీ రాజ్ కమిషనరేట్ కు కలెక్టర్ అటాచ్ చేయడం జరిగింది. తరువాత వనస్థలిపురం నుండి తాండూర్ ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ గా బదిలీ పై వచ్చిన సంపత్ కుమార్ శర్మ అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. తరువాత మూడు రోజుల తరువాత నూతన యాలాల ఎంపీడీఓ గా గ్రూప్ 1 అధికారుల కేటాయింపులో భాగంగా యాలాల మండల ఎంపీడీఓ గా కేటాయించారు. నాగసాయి శ్రీనిజ శనివారం యాలాల ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా మండల కార్యాలయం సిబ్బంది మండల పంచాయతీ సెక్రటరీ లు మరియు యువజన నాయకులు ఆమెకు శాలువా తో పుష్పగుచ్ఛం తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సూపరింటెండెంట్ యాదగిరి,ఇంచార్జ్ ఎంపీవో ఆనంద్ రావు, పంచాయతీ సెక్రటరీ లు చారీ, శ్రీనివాస్, మొన్యా నాయక్, రమాదేవి, కార్యాలయం సిబ్బంది బాలరాజ్,జానీ యువజన నాయకులు వీరేశం, రఫీక్,రఘు తదితరులు ఉన్నారు.

# జగిత్యాలలిజిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ




**రాయికల్ పట్టణం, నవంబర్ 22,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా శ్రీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ గారు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందజేశారు.

# రాయికల్ మండలంలో పలు లింకు రోడ్లకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శంకుస్థాపన చేసి2నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాలేదు -?

- జిల్లా కాంగ్రెస్నాయకుడు అకుల లక్ష్మి నారాయణ



**రాయికల్ పట్టణంనవంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాలజిల్లా రాయికల్ మండలం పలు గ్రామాలకు లింకు రోడ్లను జగిత్యాల్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సెప్టెంబర్లో శంకుస్థాపన చేశారు కానీ ఇంతవరకు పనులు మొదలు కాలేదుఅని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఆకులా లక్ష్మీనారాయణ ఆరోపించారు కృష్ణంపేట్ నుండి చలిగాల్ వరకు అల్లిపూర్ నుండి ఎల్లమ్మ దగ్గర నుండి శ్రీ రామ్ నగర్కు, చేర్ల కొండాపూర్ నుండి మైతపూర్ రోడ్డువరకు ఇటిక్యాల పెద్ద వాగు పక్కన నుండి తెలంగాణ మోడల్ స్కూల్ వరకు చింతలూరు నుండి బషీర్ పల్లి వరకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు కానీ ఇంతవరకు శిలాపాలకలే ఉన్నాయి కానీ పనూలు మాత్రం ప్రారంభించలేదు కాంట్రాక్టర్ మాత్రం దసరా తర్వాత ప్రారంభిస్తాను అన్నాడు ఇంత వరకు పనులు ప్రారంభించలేదు ఎన్నికల కోడ్ వచ్చింది అని కాంట్రాక్టర్ అంటాడని లక్ష్మినారాయణ అంటున్నారు ఎది ఏమైనా తొందరగా పనులు చేయాలి

# ఇష్టంతో కష్టపడి చదువుతే విజయం వరిస్తుంది.

## గ్రూప్ -1 ర్యాంకర్, కొత్త ఎంపీడీఓ కుర్వ క్రాంతి -తాండూరు ప్రభుత్వ కాలేజీలోకుర్వ క్రాంతి కి సన్మానం

**తాండూరు, నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఇష్టంతో కష్టపడి చదివితేనే ఎంతటి విజయాన్ని కూడా సాధించవచ్చు అని గ్రూప్ -1 ర్యాంకర్,ఎంపీడీఓ కుర్వ క్రాంతి కుమార్ అన్నారు. తాండూరు పట్టణంకు చెందిన ప్రముఖ న్యాయవాది కె.గోపాల్ కుమారుడు కుర్వ క్రాంతి గ్రూప్-1 పరీక్షల్లో ప్రతిభకనబరిచి ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఎంపీడీఓగా విధులు చేపట్టారు. శనివారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకులు,నోడల్ ఆఫీసర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కుర్వ క్రాంతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుర్వ క్రాంతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలలో చదువున్న పేద విద్యార్థులే ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని అన్నారు.ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ,




మైనార్టీ వర్గాలకు చెందిన వారే ఉండడం నిదర్శనమన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో కసిగా చదువుకుంటే నిర్దేశించుకున్న లక్ష్యాలలో విజయాలు సొంతం అవుతాయన్నారు. విద్యార్థులు గ్రూప్స్ లో రాణించి పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధించాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ మల్లినాథప్ప, అధ్యాపకులు మల్లయ్య, మహేందర్, కిష్టప్ప, నీలప్ప, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, గోవర్ధన్, వెంకట్ స్వామి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లును తరలించాలని రాయికల్ మునిసిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కు వినతిపత్రము

-10 వార్డ్ మార్కెట్ వాడ ప్రజలు



**రాయికల్ పట్టణం,నవంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ పట్టణంలోని 10వ వార్డు మార్కెట్ వాడలో ఉన్న రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కు కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లులో వడ్లు బియ్యంగా మార్చడంలో వచ్చే సన్నపు ధూళి వలన పెద్దలు, చిన్నారులు తరచూ అనారోగ్యాలకు గురవుతున్నామని ఆస్పత్రులకు వెళ్ళినప్పుడల్లా వేలకు వేలు ఖర్చుల పాలవుతున్నామని చెప్పారు కాలనీ వాసులు మరణానికి చేరువ కాకముందే రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని, ఇళ్లకు దూరంగా రైస్ మిల్లును తరలించాలని వినతిపత్రంలో కోరారు ఈకార్యక్రమంలో అంతడ్పుల రాజయ్య, సుంకే గంగారాజం, అగ్గిమల్ల హన్మాండ్లు, సుంకె రాజేందర్, నిగ స్వామి, దొనకంటి రాజేందర్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన తప్పనిసరి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి

**మల్లాపూర్ నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
యువత , తల్లిదండ్రులకే కాకుండా విద్యార్థులకు కూడా చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి చిట్టూరి రత్న పద్మావతి అన్నారు. శనివారం మెట్ పల్లి మండల లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనాటి కుమారులు, కుమార్తెలు వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రుల్ని పోషించడం చట్టపరమైన బాధ్యత అని అన్నారు. తప్పులు చేసాక చట్టం గూర్చి తెలియదని చెప్పడం బాధ్యతరాహిత్యం అన్నారు. స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని అటు తల్లిదండ్రులకు, ఇటు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అంతకుముందు పాఠశాలలో కీ. శే. రుద్ర బుచ్చిరాజం స్మారకార్థం నిర్మించిన సరస్వతి





మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. చదువుల తల్లి విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడం మరచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మొదటి అదనపు న్యాయమూర్తి సుగాలి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల్ల పావని, డియస్పి రాములు, జిల్లా విద్యా అధికారి రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్ , రిటైనార్ లాయర్ కాజీపేట స్రవంతి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్, సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు రాజు, కిరణ్ కుమార్, అనిల్, ప్రిన్సిపాల్ మచ్చుకంటి భూమేశ్వర్, తహసీల్దార్ రమేష్ గౌడ్ , యంఈవో దామోదర్ రెడ్డి , విగ్రహ దాత రుద్ర రాం ప్రసాద్, లోక్ అదాలత్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

## కార్మిక గనుల శాఖ మాత్యులు వివేక్ వెంకటస్వామి



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**
నర్సాపూర్ నియోజకవర్గంలోనీ రాయరావ్ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్సాపూర్ శాసన సభ నియోజకవర్గ ??పరిదిలోని (108) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (5668) సభ్యులకు జీవనోపాది కలుగుట వలన వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. మత్స్య కార్మికులు ఆర్థికంగా బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ చెరువులో 93,500 ల వేల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# విలువలతో కూడిన విద్యను అందించడం వర్సిటీ ప్రత్యేకత

## సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అదే!: మంత్రి నారా లోకేశ్

## పుట్టపర్తి శ్రీ సత్యసాయి వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేశ్

## ముఖ్య అతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

**పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**



విలువలతో కూడిన విద్యను అందించడమే శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని, ఇదొక ఆధునిక గురుకులం అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసించారు. రాయలసీమ గడ్డ ధైర్యానికి, త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవ కార్యక్రమం ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గౌరవ అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.
ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని లోకేశ్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. “పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన అందించిన సేవలు దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం చేరాయి. ఎన్నో గ్రామాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి ఉచిత వైద్య సేవలు అందించడమే కాకుండా, లక్షలాది మందికి దైవిక అనుభూతిని పంచారు” అని లోకేశ్ గుర్తుచేశారు.రాయలసీమ పవిత్ర భూమి అని, ఈ నేల ధైర్యం, నిరాడంబరత, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి అన్నారు. “ప్రపంచానికి ఆధ్యాత్మిక కిరణంగా నిలిచిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఈ గడ్డపైనే జన్మించారు. ఆయన దార్శనికత, కరుణ ఈ విశ్వవిద్యాలయానికే కాకుండా యావత్ ప్రపంచానికే మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి. ఈ పవిత్ర మట్టిలోనే ఆధ్యాత్మికత, నిరాడంబరత, త్యాగం వంటి గుణాలు నిండి ఉన్నాయి” అని వివరించారు. ఈ విశ్వవిద్యాలయం బాబా దార్శనికతకు నిలువుటద్దమని, ఇదొక ఆధునిక గురుకులమని కొనియాడారు. ఇక్కడి విద్యార్థులు కేవలం అర్హతలతో కాకుండా ఉన్నతమైన వ్యక్తిత్వంతో పట్టభద్రులు అవుతున్నారని, కేవలం నైపుణ్యంతో కాకుండా ఒక ప్రయోజనంతో పనిచేసే వృత్తి నిపుణులుగా ఎదుగుతున్నారని ప్రశంసించారు.

# జగిత్యాల జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం చైర్పర్సన్ తొపారపు రజనీకాంత్ నియకము పట్ట హర్షం



**రాయికల్ పట్టణం,నవంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మత్స్యకార సహకార సంఘం చైర్పర్సన్ జగిత్యాలకు చెందిన తోపారపు రజినీకాంత్ నియమించారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఆయన ఏడాది పాటు ఈ పదవిలో కొనసాగుతారు మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి ప్రతిపాదన మేరకు మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో తనకు అవకాశం లభించిందని రజనీకాంత్ తెలిపారు జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం చైర్మన్ గా తొఫారాము రజనీకాంత్ ను నియమించడం పట్లా రాయికల్ మండలంలోని చర్ల కొండాపూర్ దేవుని నారాయణ పల్లికొండ రమేష్ రాయికల్ పట్టణానికి చెందిన ఏడో వార్డు కాంగ్రెస్ నాయకులు దువాక రాజిరెడ్డి ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు

# కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ కీలక వ్యాఖ్యలు




**మల్లాపూర్ నవంబర్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**
మల్లాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ పేపర్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం డబ్బులు అడిగితే రోకలి బండతో కొట్టండి,మీకు బదులుగా నేను జైలుకు వెళ్తా, ప్రభుత్వం నుండి పథకాలు పొందడం ప్రజల హక్కని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేస్తున్నారని వరుస ఫిర్యాదులపై స్పందించిన కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్. ఎవరైనాడబ్బులు అడిగితే నేరుగా నాకు కాల్ చేయండి అంటూ అభయం ఇచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వేంపల్లి మాజీ సర్పంచ్ బిట్ల నరేష్, కార్యకర్తలు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ తరపున రైతులకు

# సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

### యాలాల వ్యవసాయాధికారి శ్వేత



**యాలాల.. నవంబర్ 22.(రిపబ్లిక్ న్యూస్ ).**ఎస్సి, ఎస్టీ, బీసీ మహిళా, చిన్న మరియు సన్నకారు రైతులు (5 ఎకరాల లోపు భూమి కలిగిన వారు) 50% సబ్సిడీ తో వ్యవసాయ పనిముట్లు అలాగేపెద్ద కారు రైతులు 40% సబ్సిడీ తో వ్యవసాయ పనిముట్లుఇస్తారని యాలాల వ్యవసాయాధికారి శ్వేత తెలిపారు.వ్యవసాయం చేస్తూ ఇప్పటి వరకు యాంత్రీకరణ పథకంలో లబ్ధి పొందని రైతులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారుయాలాల మండలానికి చెందిన అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.యాలాల మండలానికి బ్యాటరీ స్ప్రేయర్లు 250,పవర్ స్ప్రేయర్లు 40,రోటావేటర్లు 11,సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ (విత్తనాల%–%ఎరువుల డ్రిల్ యంత్రం) 03,డిస్క్ హారో, కల్టివేటర్లు, ఎంబీ ప్లౌ, కేజ్ వీల్స్ %ఓ% రోటో పడ్లర్ 20, బండ్ ఫార్మర్ 01, బండ్ ఫార్మర్ పీ టీ ఓ ఆధారిత 01,,పవర్ వీడర్ 02,బ్రష్ కట్టర్ 03, పవర్ టిల్లర్లు 02,. స్ట్రా బాలర్స్ 01. కేటాయించారని ఇవన్నీ సబ్సిడీపై అర్హులైన రైతులకు ఇవ్వడం జరుగుతుంది అని కావలిసి న వారు పొందదలచిన రైతుల పేరున ట్రాక్టర్ ఆర్. సీ తప్పనిసరిగా ఉండాలి.అప్లై చేయడానికి అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాస్‌బుక్ (జిరాక్స్),ఆధార్ కార్డు (జిరాక్స్),ట్రాక్టర్ ఆర్. సీ. (జిరాక్స్),భూసార పరీక్ష కార్డు తప్పనిసరి పొందు పరచాలని తెలిపారు. ఎంపిక అయిన తరువాత సంభందిత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకుని రావాల్సి ఉంటుంది. ఈ విషయాలను గమనించగలరు.

# తెలంగాణ ఎన్నికల డిప్యూటీ కమిషనర్ ను గొల్లపల్లి నివాసులు కలవడం జరిగింది



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**
ఎస్సీ రిజర్వేషన్ కొరకై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మన్నె జైపాల్ నడిమింటి దావీదు. నడిమింటి రమేష్ బేగర్ ప్రభు నీరడి ఎల్లయ్య నీరడి రవి అర్వతల ప్రకాష్ మల్లేపల్లి సామెల్. నిరడి చిట్టయ్య ( ఇమ్మానుయేలు)) మరియు పెద్ద సమక్షంలో ఎన్నికల డిప్యూటీ కమిషనర్‌ను కలవడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించి. సంగారెడ్డి జిల్లా గొల్లపల్లి గ్రామంలో విచారణ జరిపిన తర్వాతనే ఎస్సీ రిజర్వేషన్ ఖరారు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

# వాల్గొండ లోని శ్రీ రామ లింగేశ్వర ఆలయంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు



**మల్లాపూర్, నవంబర్ 22,రిపబ్లిక్ న్యూస్:-**
మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలోని పురాతన శ్రీ రామ లింగేశ్వర ఆలయంలో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి గారు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికి గర్భగుడిలో ప్రత్యేక పూజలు మరియు అభిషేకం నిర్వహించారు. ఆలయ చరిత్ర గూర్చి వివరించారు. అనంతరం శాలువా తో సన్మానం చేసి, ఆలయ యొక్క ప్రతిమని బహుకరించారు. ఈ పూజ కార్యక్రమం లో మొదటి అదనపు జిల్లా జడ్జి యస్. నారాయణ, మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల్ల పావని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి ఉన్నారు.

## మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ కార్మికుల ఉద్యోగ అవకాశాలు

**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**



ఆందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలో పారిశుద్ధ కార్మికులు పనిచేయటకు కాంట్రాక్టు బేసిక్ పద్ధతిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జోగిపేట మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక అందోల్ జోగిపేట ప్రాంతాలకు చెందిన 18 సంవత్సరాల నుంచి పైబడి ఉన్న యువతి యువకులకు అవకాశాలు ఉన్నందున ఆసక్తి కలిగి ఉన్నవాళ్లు ఆఫీస్ సిబ్బందిని సంప్రదించి పత్రకం 28౹11-2025 వరకు అవకాశం ఉన్నందున ఆఫీస్ సిబ్బందిని సంప్రదించి అప్లై చేసుకోగలరని తెలియపరుస్తున్నాం

## ఆందోల్ బస్టాండ్ దగ్గర ఆర్టీసీ బస్సులు ఆపాలి.

### సంగారెడ్డి డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన ప్రైవేట్ ఉద్యోగి హరి శంకర్.



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం లో ఆందోల్ గ్రామంలో ఆర్టీసీ బస్సు ఆగడం లేదు పేరుకు పెద్ద మండలం ఆందోల్ కానీ ఆర్టీసీ బస్సులు మాత్రం ఆందోల్ బస్టాండ్ దగ్గర ఆగడం లేదు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే బస్సు ఆపడం లేదని ఆందోల్ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆందోల్ లో స్టేజి ఉన్న బస్సులు ఆపడం లేదని ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదులు చేస్తున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా సొంత ఇలాకాల్లోనే ఈ పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు అంటున్నారు. ఆందోల్ లో విద్యాలయాలు చాలా ఉన్నాయి ఇక్కడ ఉద్యోగులు వస్తూ పోతుంటారు కానీ వారికి బస్సులు ఆపడం లేదని ఉద్యోగులు కూడా వారి బాధలు వ్యక్తపరుస్తున్నారు. సంగారెడ్డి ,మెదక్ సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ హైదరాబాద్ వంటి డిపోలకు చెందిన బస్సు ఆందోల్ బస్సు స్టాండు వద్ద ఆపాలని గ్రామానికి చెందిన హరి శంకర్ ప్రైవేట్ ఉద్యోగి శనివారం సంగారెడ్డి డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు

# ఎస్ జి ఎఫ్ జిల్లా క్రికెట్ టోర్నీ విజేత తాండూర్ జట్టు

### వికారాబాద్ జట్టు పై 8 వికెట్ల తేడాతో ఘనవిజయం







**వికారాబాద్ జిల్లా 22 నవంబర్ (రిపబ్లిక్ న్యూస్)**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ -14 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో తాండూర్ జట్టు విజేతగా నిలిచింది.. శనివారం పరిగి మినీ స్టేడియంలో తాండూరు- వికారాబాద్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది.. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న వికారాబాద్ జట్టు 9 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది.. అనంతరం బరిలోకి దిగిన తాండూరు జట్టు మరో మూడు ఓవర్లు మిగిలి ఉండగానే, కేవలం రెండు వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసి విజేతగా నిలిచింది..ఈ టోర్నీలో తాండూర్ జట్టు కెప్టెన్, కీపర్ కనవ్ పండిట్, ఆల్ రౌండర్ రిష్విత్ చంద్ర, బౌలర్లు అభిలాష్, ఆర్నవ్ తదితరులు ఫైనల్ మ్యాచ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.. ఈ టోర్నమెంట్లో తాండూరు జట్టు క్రీడాకారులు కనవ్ పండిట్ 94 పరుగులు, రిశ్విత్ చంద్ర 77 పరుగులు చేసి టాప్ స్కోరర్ లుగా నిలిచారు.. అలాగే టోర్నీలో అభిలాష్ పది వికెట్లు తీసి టాపర్ గా నిలిచాడు.. ఈ టోర్నీలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అనంతయ్య, క్రికెట్ టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, పీఈటి లు అంబదాస్, ఖాజా, నరసింహులు, రాజేందర్ రెడ్డి, గోపాల్, రాజేందర్, విజయ్ భాస్కర్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు...

# బిజెపి మెట్పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గీతం ఆలాపన

**మెట్టుపల్లి, నవంబర్ 22,రిపబ్లిక్ న్యూస్:-**
వందేమాతరం గీతం ఆలాపన బిజెపి మెట్పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు స్కూల్లో నిర్వహించడం జరిగింది వందేమాతరం నినాదం భారత స్వతంత్ర పోరాటంలో దీని పాత్ర అమోఘం వందేమాతరం మూల చరిత్ర బెంగాలీ రచయిత బంకిచన్ చటర్జీ రచన ఈ గీతాన్ని ఆయన 1875లో రచించారు ఇది మొట్టమొదటైన సంపందకత్వంలో నడిపించిన బంగ్ల దర్శనాన్ని పత్రిక పాచించబడింది వందేమాతరం అంటే తల్లి నీకు వందనం అని అక్షరాల అర్థం ఇందులో భారతదేశాన్ని తల్లిగా భారతమాతగా కీర్తించడం జరుగుతుంది జాతీయ గీతం హోదా స్వాతంత్రం వచ్చిన తర్వాత జనవరి 24 1950న భారత రాజ్యాంగ సభ ఈ గీతాన్ని జాతీయ పాటగా స్వీకరించింది





జనగణమన కు ఉన్నట్లే దీనికి కూడా సమానమైన హోదా గౌరవం ఉండాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేటి విజయ్ పన్నాల రాఘవరెడ్డి నాయకులు భోగ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట్ నిజం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలనిఅంజిరెడ్డి డిమాండ్

**మెట్టుపల్లి, నవంబర్ 22, రిపబ్లిక్ న్యూస్:-**
పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి మెట్పల్లి పట్టణ బిజెపి పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూతపడ్డ ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా హామీ ఇచ్చిన ప్రకారం తెరిపించకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తుందని ఇక్కడి చెరుకు రైతులు 100 కిలోమీటర్లు దూరం లోని కామారెడ్డి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ కి చెరకు పంపిస్తున్నారని తద్వారా రవాణా భారం రైతు పైన పడుతుందని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీని తెరిపించాలి ఫ్యాక్టరీ తెరిపించే వరకు రవాణా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వరంగల్ రైతు



డిక్లరేషన్ సమయంలో చెరుకు రైతులకు ఇచ్చిన హామీ మేరకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లో మూతపడ్డ దాదాపు 200 షుగర్ ఫ్యాక్టరీ లను తెరిపించడం జరిగిందని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వల్ల చేతకాకుంటే కేంద్ర ప్రభుత్వానికి %జవీ% రేవంత్ రెడ్డి లేఖ రాసినట్లయితే మూతపడ్డ మూడు షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించే బాధ్యత బిజెపి తీసుకుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ స్టేట్ కౌన్సిల్ నెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు తుకారం గౌడ్ ఇల్లెందుల శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేటి విజయ్ పట్టణ కార్యదర్శి బొడ్ల ఆనంద్ ఎర్ర రాజేందర్ చెట్లపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన తప్పనిసరి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి

**మెట్టుపల్లి, నవంబర్ 22, రిపబ్లిక్ న్యూస్:-**
ఈనాటి యువత , తల్లిదండ్రులకే కాకుండా విద్యార్థులకు కూడా చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి చిట్టూరి రత్న పద్మావతి అన్నారు. శనివారం మెట్ పల్లి మండల లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనాటి కుమారులు, కుమార్తెలు వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రుల్ని పోషించడం చట్టపరమైన బాధ్యత అని అన్నారు. తప్పులు చేసాక చట్టం గూర్చి తెలియదని చెప్పడం బాధ్యతరాహిత్యం అన్నారు. ఈనాటి స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని అటు తల్లిదండ్రులకు, ఇటు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అంతకుముందు పాఠశాలలో కీ. శే. రుద్ర బుచ్చిరాజం స్మారకార్ధం నిర్మించిన సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. చదువుల తల్లి విగ్రహాన్ని



ఆవిష్కరణ చేయడం మరచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మొదటి అదనపు న్యాయమూర్తి సుగాలి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల్ల పావని, డియస్పి రాములు, జిల్లా విద్యా అధికారి రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హాఫీజ్ , రిటైనార్ లాయర్ కాజీపేట స్రవంతి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్, సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు రాజు, కిరణ్ కుమార్, అనిల్, ప్రిన్సిపాల్ మచ్చుకంటి భూమేశ్వర్, తహసీల్దార్






రమేష్ గౌడ్ , యంఈవో దామోదర్ రెడ్డి , విగ్రహ దాత రుద్ర రాం ప్రసాద్, లోక్ అదాలత్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడిగా ఆంజనేయులు గౌడ్ నియామకం

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 ( రిపబ్లిక్ న్యూస్ )**
మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులుగా నియమించబడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్ వారు చేస్తున్నటువంటి సేవ కార్యక్రమాలు పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా నియమిస్తున్న విధానాన్ని ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చిన వెంటనే స్పందించి ఆ కార్యకర్త యొక్క కుటుంబానికి అండదండలుగా ఉంటూ మేమున్నాము మేము వెనకాల అంటూ ధైర్యం ఇస్తూ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడంలో మెదక్ జిల్లాలోని మొదటి స్థానంలో ఉన్నటువంటి పార్టీ సీనియర్ నాయకుడు గా గుర్తింపు తెచ్చుకొని ఎమ్మెల్యేగా పోటీ



చేయాలని ఆలోచన ఉన్నప్పటికీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండి పార్టీలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ కార్యనిర్వహణ క్రమంలో మెదక్ జిల్లాలోని అనేకమంది ప్రజల మనసుల్లో నిలిచిపోయిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్న ఆంజనేయులు గౌడ్ మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులుగా నియమించ పడడం గర్వ కారణంగా చూస్తూ కాంగ్రెస్ పార్టీ ఆయనపై ఎంతో బాధ్యతతో కూడినటువంటి పదవిని అప్పగించి పార్టీని ముందుకు తీసుకుపోవడంలో మరింత కృషి చేయాలని దృఢ సంకల్పంతో పార్టీ అధిష్టానం ఆలోచన చేసి ఈ పదవినీయడం చాలా సంతోషదాయకారంగా మెదక్ జిల్లా ప్రజలు భావిస్తున్నారు

## స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు అందజేత



**అనంతగిరి: పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
ఇందిరా మహిళా శక్తి పథకం కింద కోదాడలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాలకు ఉచితంగా చీరలు అందించడం సంతోషకరమని, గత ప్రభుత్వంలో నాణ్యమైన చీరలు అందలేదని అన్నారు. మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

### రేవంత్‌తో మధ్యప్రదేశ్ సిఎం యాదవ్ భేటీ





**హైదరాబాద్,పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)** హైదరాబాద్‌లో రాష్ట్రపతి దరౌపది ముర్ము పర్యటన ముగిసింది. ఒకరోజు పర్యటన కోసం వచ్చిన ఆమె శనివారం మధ్యాహ్నం ఇక్కడి నుంచి పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఎం ము÷–మకు జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. యాదవ్‌ను సిఎం సాదరంగా ఆహ్వానించారు.

-------------

## హైదరాబాద్‌లో నకిలీ లేడీ ఖాకీని పట్టివేత

### పోలీస్ డ్రెస్‌లో ఏకంగా విఐపి డ్యూటీ

**హైదరాబాద్,పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**హైదరాబాద్‌లో నకిలీ ఖాకీ వ్యవహారం వెలుగుచూసింది. జీడిమెట్ల పోలీసు పరిధిలో నకిలీ లేడీ కానిస్టేబుల్‌గా వ్యవహరించిన ఉమాభారతి అనే మహిళను పోలీసులు అరెస్టు చేశారు. కానిస్టేబుల్ పోస్టుకి సెలెక్ట్ కాలేకపోయినా, తాను పోలీసు సిబ్బందిలోనే పనిచేస్తున్నట్లు చాటుకునేలా ఖాకీ డ్రెస్ కొనుగోలు చేసి, పలు వీఐపీ కార్యక్రమాలకు బందోబస్తు డ్యూటీలు చేసిన విషయం బయటపడింది. తెలంగాణ పోలీసు కానిస్టేబుల్ అర్హత పరీక్షలకు ప్రిపేర్ అవుతూ, పోలీసులలో పనిచేయాలనే కోరికతో ఉమాభారతి ముందుగా డ్రెస్ కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం హైదరాబాదులో జరిగిన కీలక వీఐపీ కార్యక్రమాల్లో.. సచివాలయంలో జరిగిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ఖైరతాబాద్ గణెశిష్ ఉత్సవాల ఊరేగింపు వంటి ఈవెంట్లలో బందోబస్తుల పేరుతో తిరిగినట్లు వెల్లడైంది. సైబరాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కి కూడా వెళ్లి, అక్కడి క్యాంటీన్‌లో గడిపి వెళ్లిపోయిన విషయం విచారణలో బయటపడింది. అంతేకాకుండా పలు కాలేజీల్లోకి వెళ్లి 'సైబర్ క్రైమ్ అవేర్‌నెస్' పేరుతో లెక్చర్లు ఇచ్చిందని కూడా పోలీసులు గుర్తించారు. ఒక దశలో ఉమాభారతి ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు ఆమెను ప్రశ్నించడంతో మొత్తం నకిలీ ఖాకీ డ్రామా బట్టబయలైంది. అసలు పోలీసు ఉద్యోగం లేకపోయినా, అధికారులు, సిబ్బంది తెలియకుండా వీఐపీ డ్యూటీలను కూడా ఎలా చేసిందన్న దానిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

-------

## సిఐఐ సమ్మిట్ తరవాత ప్రపంచంలో పెరిగిన ప్రాధాన్యం

### పెట్టుబడిదారులు ఆంధ్రా వైపు చూస్తున్నారు

### వైసిపి నేతలు ఏం మాట్లాడుతారో తెలియదు మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు




**అమరావతి,పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ తర్వాత ప్రపంచమే మన వైపు చూస్తుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీఐఐ సమ్మిట్ తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలిచింది.. వైసీపీ నేతలు రాష్ట్రంలో ఏం మాటాడుతున్నారో వాళ్లకే తెలియటం లేదు.. విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం వైసీపీ నేతలు ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విశాఖ ఉక్కు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చింది.. విశాఖ ఉక్కుకి సొంత గనులు లేవు.. యువ నేత నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో 20 లక్షలు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నాం అన్నారు. గత ఐదేళ్లు ధాన్యం కొనుగోలు విషయంలో వైసీపీ ఏం చేసిందని మంత్రి శ్రీనివాసరావు అడిగారు. అయితే, నేడు 3 లక్షలు మెట్రిక్ టన్నులను ప్రభుత్వం కొలుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా గన్నీ సంచులు తీసుకుంటే, వాళ్లకు డబ్బులను చెల్లిస్తున్నామన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది.. జిల్లాలో అనేక పరిశ్రమలు వస్తున్నాయి, త్వరలో భారీగా ఉద్యోగాలు రాబోతున్నాయి.. అలాగే, త్వరలో విజయనగరంలో ఐటీ కంపెనీలు పెట్టబోతున్నారు.. రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లుకు పంపించిన గంటల వ్యవధిలోనే అన్నదాతల అకౌంట్లో సొమ్ము జమ అవుతుంది అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు వెల్లడించారు.

---------------

# సున్నం చెరువు పునరుద్ధరణలో తొలగిన అడ్డంకి

## ఎఫ్‌టిఎల్‌లో ఉన్న గుడి, ప్రార్థనా స్థలం తరలింపునకు ఓకే




**హైదరాబాద్,పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
హైదరాబాద్‌లోని సున్నం చెరువు పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్న హైడ్రా అధికారులు శనివారం స్థానికులతో కీలక సమావేశం నిర్వహించారు. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆంజనేయస్వామి గుడి, ముస్లింల ప్రార్థనా స్థలం 'చిల్లా' మార్పు గురించి ఇరుపక్షాల అభిప్రాయాలను హైడ్రా కమిషనర్ స్వయంగా నివాసితులతో మాట్లాడి తెలుసుకున్నారు. చెరువు పునరుజ్జీవనంలో భాగంగా ఎఫ్‌టీఎల్‌లోని నిర్మాణాలను గట్టు వైపు మార్చాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించగా, రెండు వర్గాల స్థానికులూ ఈ నిర్ణయానికి అంగీకారం తెలిపారు. సున్నం చెరువు కూడా హైడ్రా చేపట్టిన ప్రధాన పునరుద్ధరణ ప్రాజెక్టుల్లో ఒకటిగా ఉన్నందున, చెరువు అసలు పరిమితిని కాపాడటం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, ఆక్రమణలను తొలగించడం వంటి కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ ప్రక్రియలో ఆంజనేయుని గుడి, చిల్లా ఎఫ్‌టీఎల్‌లోకి వస్తుండటంతో, వాటి పునర్వ్యవస్థీకరణపై గత కొంతకాలంగా సమీక్ష జరుగుతోంది. శనివారం జరిగిన ఈ సమాలోచనలో ఇరువర్గాల నివాసితులు పూర్తిగా సహకరిస్తామని హైడ్రాకు హామీ ఇవ్వడం ద్వారా పెండింగ్‌లో ఉన్న సమస్యకు తెరపడింది. పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి అంతరాయం లేకుండా ముందుకు సాగేందుకు ఈ అంగీకారం ఎంతో సహాయకారి అవుతుందని హైడ్రా అధికారులు తెలిపారు. చెరువు భద్రత, అభివృద్ధి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యల్లో ప్రజల సహకారం అత్యంత కీలకమని కమిషనర్ సమావేశంలో పేర్కొన్నారు.

-------------

# ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

### హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ప్రమాదం

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**ఇంఫాల్, పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. 'బ్రిటిష్ సామ్రాజ్యంలో రవి అస్తమించదు. కానీ ఇండియాలో వారి సూర్యుడు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం. అణచివేతకు ఎన్నడూ తలవంచలేదు. కొన్నిసార్లు మన గళం బలహీనంగా ఉండి ఉండవచ్చు, కొన్ని సార్లు బలంగా వినిపించి ఉండవచ్చు. కానీ మన గళం ఎన్నడూ మూగవోలేదు' అని మోహన్ భాగవత్ వివరించారు.

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

**మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా -అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన**






**హైదరాబాద్,పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు.
మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ,
సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశాల భవిష్యత్ కథకులను పెంపొందించాలనే తన కలను కొనసాగిస్తోంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. ప్రపంచ సినిమాలో తెలంగాణ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మేము ఎప్పుడు రెడీగా ఉంటామమని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నపూర్ణ స్టూడియోస్, సౌండ్ / విజన్ భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ ఫెసిలిటీ సినిమాను కూడా సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికత వివరాలు అడిగి తెల్సుకుని నాగార్జునను మెచ్చుకున్నారు.

## ఐ-బొమ్మ రవి కేసు దర్యాప్తు చేస్తున్నసైబర్ క్రైమ్ డీసీపీ కవిత వరంగల్‌కు బదిలీ

**వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా దార కవిత బదిలీ**

హైదరాబాద్, **పుట్టపర్తి నవంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర హోంశాఖ పోలీసు వ్యవస్థలో భారీగా బదిలీలు చేపట్టింది. తొమ్మిది మంది నాన్-కేడర్ ఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల్లో భాగంగా ఐ-బొమ్మ రవి కేసును దర్యాప్తు చేస్తున్న డీసీపీ దారా కవితను వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా బదిలీ చేశారు. ఐ-బొమ్మ రవి కేసు దర్యాప్తు కొనసాగుతుండగానే కవితను బదిలీ చేయడం గమనార్హం. హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగంలో డీసీపీగా ఉంటూ ఆమె పలు కీలక కేసులను దర్యాప్తు చేశారు.కవిత స్థానంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా అరవింద్ బాబును నియమించారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా ఉన్న వై.వీ.ఎస్. సుచేంద్రను హైదరాబాద్ ఎస్బీ డీసీపీగా నియమించారు. పెద్దపల్లి డీసీపీ పీ. కరుణాకర్‌ను ఇంటెలిజెన్స్ విభాగంలో ఎస్పీగా, సైబరాబాద్ ఎస్బీ డీసీపీ బి. సాయిశ్రీని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ఎస్.వీ.ఎన్. శివరాంను ఏసీబీ ఎస్పీగా, ట్రాన్స్‌కో ఎస్పీగా పని చేస్తున్న జగదీశ్వర్ రెడ్డికి ఇంటెలిజెన్స్ విభాగంలో కొత్త బాధ్యతలు అప్పగించారు. ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఉన్న రవీంద్రరెడ్డిని గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా బదిలీ చేశారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్‌గా ఉన్న అశోక్ కుమార్‌ని సీఐడీ ఎస్పీగా బదిలీ చేశారు.